





తొలి పద్దు పొడిచింది

రాష్ట్ర ఆర్థిక బడ్జెట్‌లో ఉమ్మడి కృష్ణాకు భారీ ఊరట

రాజధాని అమరావతి అభివృద్ధికి మ్యాచింగ్ గ్రాంట్

రూ.6 వేల కోట్ల నిధుల కేటాయింపుపై సర్వత్రా హర్షం














ఐదేళ్ల ఆశలకు తొలి'పద్దు' పొడిచింది. రాజధాని అమరావతి సహా ఉమ్మడి కృష్ణా జిల్లాకు భారీ ఊరట లభించింది. ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సంక్షేమం, మౌలికం జోడింపుగా బడ్జెట్ కేటాయింపులు జరపటంపై ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. విజయవాడ విమానాశ్రయం, బందరు పోర్టు, మెట్రోరైల్ ప్రాజెక్టుకు ఈ బడ్జెట్ ఊతం ఇవ్వగా, కృష్ణాడెల్టా ఆధునికీకరణకు తోడ్పాటునిచ్చింది. భూ సేకరణలకు కూడా కేటాయింపులు జరపటంతో అమరావతి నూతన రైల్వేలైన్, మెట్రో రైల్, జాతీయ రహదారి ప్రాజెక్టులు పరుగులు పెట్టనున్నాయి. ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు ఇన్సెంటివ్‌ల ప్రకటనతో స్టార్టప్‌లకు బీజం పడనుంది.

-ఆంధ్రజ్యోతి, విజయవాడ

- విజయవాడ ఎయిర్‌పోర్టు పెండింగ్ బకాయిలకు మోక్షం
- మచిలీపట్నం పోర్టుకు మ్యాచింగ్ గ్రాంట్, మౌలికానికి నిధులు
- విజయవాడ మెట్రోరైల్ ప్రక్రియకు వీలుగా కేటాయింపులు
- కృష్ణాడెల్టా ఆధునికీకరణ పనులు, చింతలపూడికి సాంత్వన

తల్లికి వందనం ద్వారా ఇరు జిల్లాలకు రూ.900 కోట్ల లబ్ధి

అభివృద్ధి, సంక్షేమానికి ఊతం



రాష్ట్ర పునర్నిర్మాణం, అభివృద్ధి, సంక్షేమానికి ఊతమిచ్చేలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, సామాజిక పింఛన్లకు బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు, ఆదరణ పథకానికి రూ.1,000 కోట్లు కేటాయించడంతో కూటమి ప్రభుత్వం బీసీలకు అండగా ఉంటుందనే నమ్మకం కలిగింది. గృహ నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, అమరావతి, రహదారుల అభివృద్ధికి బడ్జెట్‌లో అధిక మొత్తంలో నిధులు కేటయించారు. బీసీ వర్గాలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ముందుచూపుతో బడ్జెట్‌లో పెద్దమొత్తంలో నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు.

- కొల్లు రవీంద్ర, మంత్రి

జయహో అమరావతి

రూ.6 వేల కోట్ల కేటాయింపులు

రాజధాని అమరావతికి రూ.6 వేల కోట్ల నిధులు కేటాయించారు. రాజధానిలో రూ.41 వేల కోట్లతో ఏడీబీ, ప్రపంచబ్యాంకు, హడ్కో, కేఎఫ్‌డబ్ల్యూ వంటి ఆర్థిక సంస్థల అప్పుతో పనులు చేపడుతున్న విషయం తెలిసిందే. వీటికి అదనంగా రాజధాని ప్రాంత పరిధిలో చేపట్టాల్సిన పనులకు రూ.6వేల కోట్లు కేటాయించారు. అమరావతి అభివృద్ధి పనులకు తీసుకుంటున్న రుణం నేపథ్యంలో మ్యాచింగ్ గ్రాంట్‌గా కూడా కొంత రాష్ట్ర ప్రభుత్వం చూపాల్సి ఉంటుంది. అలాగే, అమృత్ సిటీలో భాగంగా అమరావతికి కేంద్రం ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా కొంత మ్యాచింగ్ గ్రాంట్‌ను కలపాల్సి ఉంటుంది. ఇవికాకుండా రాజధాని ప్రాంతంలో అవసరాల ప్రాతిపదికన చేపట్టాల్సిన మౌలిక సదుపాయాల కల్పనకు ఈ నిధులను వినియోగిస్తారు. అమరావతి అవుటర్ రింగ్‌రోడ్డు (ఓఆర్ఆర్), ఇన్నర్ రింగ్‌రోడ్డు (ఐఆర్ఆర్)కు సంబంధించి అనుబంధంగా చేపట్టాల్సిన అనుసంధాన మౌలిక సదుపాయాల కల్పనకు ఈ నిధులను వినియోగించే అవకాశం ఉంది.

ఎయిర్‌పోర్టు, బందరు పోర్టు.. భలే సపోర్టు

బడ్జెట్‌లో గంపగుత్తగా కేటాయింపులు జరిపినప్పటికీ విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం, మచిలీపట్నం పోర్టుకు రూ.200 కోట్ల మేర ప్రయోజనం కలగనుంది విజయవాడ విమానాశ్రయానికి సంబంధించి ఆర్అండ్ఆర్ ప్యాకేజీలో భాగంగా ఇళ్ల నిర్మాణానికి తొలి విడతగా ఇవ్వాల్సిన నిధులు, ల్యాండ్ పూలింగ్‌కు ఇచ్చిన రైతులకు కౌలు బకాయిలు, నిరాశ్రయులై అద్దె ఇళ్లలో ఉంటున్న వారికి అద్దె బకాయిలు, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన బకాయిల క్లియరెన్స్‌కు రూ.100 కోట్ల మేర కేటాయింపులు జరిపారు. దీంతో విజయవాడ ఎయిర్‌పోర్టుతో ముడిపడిన ఐదేళ్ల సమస్యలకు పరిష్కారం లభించింది. మచిలీపట్నం పోర్టు పనులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం మిగతా 6లో..





	ప్రస్తుత టీడీపీ కూటమి బడ్జెట్‌లో కేటాయింపులు	గత ఏడాది వైసీపీ కేటాయింపులు
అమరావతి	రూ.6,000 కోట్లు	0
జేజేఎం	రూ.500 కోట్లు	రూ.120 కోట్లు
కృష్ణాడెల్టా	రూ.400 కోట్లు	0
చింతలపూడి	రూ.30 కోట్లు	0
విజయవాడ మెట్రో	రూ.50 కోట్లు	ఒక్క రూపాయి
మచిలీపట్నం పోర్టు	రూ.100 కోట్లు	రూ.1,080 కోట్లు (అప్పు)
విజయవాడ ఎయిర్‌పోర్టు	రూ.100 కోట్లు	0

అందరి బడ్జెట్!
వివిధ వర్గాల భిన్నస్వరాలు 6లో



డెల్టాకు దన్ను
బడ్జెట్‌లో రూ.400కోట్లు కేటాయింపు



- కేంద్ర ప్రభుత్వమే నూరు శాతం భరించేలా ప్రతిపాదన
- స్పష్టత వస్తేనే కేటాయింపులకు అవకాశం
- అయినా మెట్రోకు నిధులు కేటాయించిన ప్రభుత్వం

మెట్రోకు రూ.50 కోట్లు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : విజయవాడ మెట్రోరైల్ ప్రాజెక్టుకు రూ.50 కోట్ల నిధులు కేటాయించారు. మెట్రో రైల్ ప్రాజెక్టుకు నూరుశాతం నిధులు మంజూరు చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏపీ మెట్రోరైల్ కార్పొరేషన్ విజ్ఞప్తి చేసింది. సాధారణంగా మెట్రో ప్రాజెక్టులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం జాయింట్ వెంచర్ ప్రాతిపదికన మాత్రమే నిధులు కేటాయిస్తుంది. రాష్ట్ర పునర్విభజన చట్టం మేరకు, గతంలో కేంద్రం ఇచ్చిన హామీలను దృష్టిలో ఉంచుకుని నూరుశాతం ఈ ప్రాజెక్టు వ్యయాన్ని భరించాల్సిందిగా విజ్ఞప్తి చేసింది. ఈ ప్రతిపాదనపై కేంద్రస్థాయిలో చర్చ నడుస్తోంది. అయితే, కేంద్ర ప్రభుత్వం సానుకూలంగానే నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని మెట్రోరైల్ కార్పొరేషన్ అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో మెట్రో ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.50 కోట్లు కేటాయించింది. మెట్రోకు కేంద్ర ప్రభుత్వం నూరుశాతం సహాయం చేస్తే కనుక.. రాష్ట్ర ప్రభుత్వంపై కేవలం భూ సేకరణ మాత్రమే చేయాల్సి ఉంటుంది. 100 ఎకరాల్లోపే అవసరం కాబట్టి రూ.300 కోట్లలోపు బడ్జెట్ సరిపోతుంది. ఒకవేళ భూ సేకరణ ఖర్చును కూడా కేంద్రం భరిస్తే ఆ మేర నిధులు కూడా ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉండదు. కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాన్ని వెలువరించినా.. మెట్రో ప్రాజెక్టు పనులు ముందుకు సాగటానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.50 కోట్ల నిధులిచ్చింది.

ఇంటర్‌కు సిద్ధం

నేటి నుంచి ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు

- సోమవారం నుంచి సెకండియర్
- ఉమ్మడి కృష్ణాజిల్లాలో 166 పరీక్షా కేంద్రాలు
- పటిష్ట బందోబస్తు నడుమ నిర్వహణ

విజయవాడ, ఆంధ్రజ్యోతి/మచిలీపట్నం టౌన్ : ఇంటర్ పరీక్షలకు సర్వంసిద్ధమైంది. శనివారం నుంచి మొదటి, సోమవారం నుంచి రెండో సంవత్సరం పరీక్షలు ప్రారంభంకానున్నాయి. పరీక్షల్లో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా అన్ని కేంద్రాల్లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో మొదటి సంవత్సరం పరీక్షలకు 64,565 మంది, రెండో సంవత్సరం పరీక్షలకు 58,851 మంది హాజరుకానున్నారు. మొత్తం 166 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.

ఎన్టీఆర్ జిల్లాలో... : మొదటి సంవత్సరం పరీక్షలకు 40,008 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 37,979 మంది హాజరుకానున్నారు. ఒకేషనల్ కోర్సులకు సంబంధించి మొదటి సంవత్సరం విద్యార్థులు 1,202 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 1,083 మంది ఉన్నారు. జిల్లాలో పరీక్షల నిర్వహణకు 103 కేంద్రాలు సిద్ధం చేశారు. మొదటి సంవత్సరం పరీక్షలు శనివారం నుంచి ఈనెల 14వ తేదీ వరకు జరుగుతాయి. 20 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్‌ను నియమించారు. గంపలగూడెంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని సమస్యాత్మకంగా గుర్తించారు. మొత్తం పరీక్షా కేంద్రాలను 13 జోన్లుగా విభజించారు. విజయవాడలో పరీక్షా కేంద్రాలను నాలుగు జోన్లుగా విభజించారు. ఇప్పటికే ప్రశ్నాపత్రాలు స్టోరేజ్ పాయింట్లకు చేరుకున్నాయి. జిల్లాలో 17 స్టోరేజ్ పాయింట్లు ఉన్నాయి. ఇందుకోసం 27 మంది కస్టోడియన్లను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా రెండు సిట్టింగ్ స్క్వాడ్‌లు, నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించారు.



విజయవాడలోని ఓ పరీక్షా కేంద్రానికి శుక్రవారం రాత్రే చేరుకుని హాల్ టికెట్ నెంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు

కృష్ణాజిల్లాలో.. : పరీక్షల నిర్వహణకు 63 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 40,060 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 24,557 మంది, రెండో సంవత్సరం విద్యార్థులు 20,879 మంది ఉన్నారు. పరీక్షా కేంద్రాలను 14 జోన్లుగా విభజించారు. 600 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. అత్యధికంగా పెనమలూరు జోన్‌లో విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. జిల్లాలో ఎలాంటి సమస్యాత్మక పరీక్షా కేంద్రాలు లేవు. పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయడానికి మూడు సిట్టింగ్, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను తాడేపల్లిలోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో ఉన్న కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేశారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. పరీక్షా కేంద్రాల వద్ద బాలికల హాల్ టికెట్లను పరిశీలించేందుకు మహిళా పోలీసులను నియమించినట్టు ఇంటర్ జిల్లా అధికారి సాల్మన్‌రాజు తెలిపారు. అభ్యర్థులు ఉదయం 8.30 గంటలకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. 9 గంటల నుంచి రానివ్వబోమని స్పష్టం చేశారు. ఆ కేంద్రాలకు సమీపంలోని ఫొటోస్టాట్ షాపులను తెరవొద్దని పోలీసులు ఇప్పటికే ఆంక్షలు విధించారు.

అనధికార పర్మిట్ రూమ్‌లు

- గుడివాడలో విజయవాడ సిండికేట్ నిర్వహిస్తున్న దుకాణాల్లో మద్యం లూజు విక్రయాలు
- ఎక్సైజ్ అధికారులతో సిండికేట్‌కు సత్సంబంధాలు

8లో

రూ.45 లక్షలతో సర్వజనాస్పత్రిలో మౌలిక వసతులు

వైద్యశాఖ అధికారులతో కలెక్టర్ బాలాజీ



స్నాతకోత్సవం

విజయవాడలోని సిద్దార్థ ప్రభుత్వ వైద్య కళాశాల 2019 బ్యాచ్ విద్యార్థుల స్నాతకోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సైన్స్, టెక్నాలజీ, మేధస్సు, శరీర శ్రమ కలిస్తే డాక్టర్ అవుతారని, వీటికి మానవత్వాన్ని జోడిస్తే మంచి వైద్యుడిగా మారతారని ఆయన విద్యార్థులకు హితవు పలికారు.

కొత్త రిజిస్ట్రార్ ఎవరు..?

ముగిసిన కృష్ణా యూనివర్సిటీ రిజిస్ట్రార్ పదవీకాలం

రిలీవై మాతృసంస్థకు వెళ్లిన శోభన్‌బాబు ▸▸ కొత్త రిజిస్ట్రార్ ఎవరనే అంశంపై ఉత్కంఠ

- తమవారిని నియమించాలని ఓ మంత్రి సిఫార్సు
- యూనివర్సిటీ అధ్యాపకులకే ఇవ్వాలని చర్చ
- ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా డాక్టర్ ఉష




ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : కృష్ణా యూనివర్సిటీ రెగ్యులర్ రిజిస్ట్రార్‌గా ఎవరిని నియమిస్తారనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. ఇప్పటివరకు రిజిస్ట్రార్‌గా పనిచేసిన శోభన్‌బాబు పదవీకాలం శుక్రవారంతో పూర్తయింది. దీంతో ఆయన రిలీవ్ అయ్యారు. కాకినాడ జేఎన్‌టీయూ నుంచి వచ్చిన ఆయన ఏడాది పాటు కృష్ణా యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా కొనసాగారు. ఆయన పదవీకాలాన్ని పొడిగిస్తారనే అంశంపై ప్రచారం జరిగినా అందుకు తగిన విధంగా వీసీ కె.రాంజీ ఉత్తర్వులు జారీచేయలేదు. దీంతో రిజిస్ట్రార్ తన మాతృసంస్థకు వెళ్లిపోయారు.

ఇతర యూనివర్సిటీల నుంచి వస్తేనే..

ఇతర యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లే ఇప్పటివరకు కృష్ణా యూనివర్సిటీ రిజిస్ట్రార్లుగా అధికకాలం పనిచేశారు. వర్సిటీ ఏర్పడి 16 ఏళ్లు అవుతున్న నేపథ్యంలో యూనివర్సిటీలో పనిచేసే అధ్యాపకులకే రిజిస్ట్రార్ పోస్టును ఇవ్వాలనే డిమాండ్ వస్తోంది. గతంలో ఆంధ్రా యూనివర్సిటీ నుంచి పులిపాటి కింగ్, కడప యోగి వేమన యూనివర్సిటీ నుంచి కృష్ణారెడ్డి, నాగార్జున యూనివర్సిటీ నుంచి రామిరెడ్డి రిజిస్ట్రార్లుగా పనిచేశారు. ఏడాదిగా రిజిస్ట్రార్‌గా కొనసాగుతున్న శోభన్‌బాబు కాకినాడ జేఎన్‌టీయూ నుంచి వచ్చారు. దీంతో యూనివర్సిటీ ఏర్పడ్డాక ఇతర యూనివర్సిటీల నుంచి వచ్చిన అధ్యాపకులే అధికకాలం పాటు రిజిస్ట్రార్‌లుగా కొనసాగారు. వీరికి జీతం, ఇతరత్రా అలవెన్సులు కలుపుకొని నెలకు రూ.2.50 లక్షలకు పైగా చెల్లిస్తున్నారు. అదే స్థానికంగా పనిచేసే ప్రొఫెసర్‌ను రిజిస్ట్రార్‌గా నియమిస్తే ఈ ఖర్చు మొత్తం యూనివర్సిటీకి కలసివస్తుందనే అభిప్రాయం ఇక్కడ పనిచేస్తున్న ప్రొఫెసర్లు వ్యక్తం చేస్తున్నారు. అయితే, చాలామంది రిజిస్ట్రార్లు స్థానికంగా నివాసం ఉండట్లేదు. వీసీ ఎక్కడ నివాసమున్నా, రిజిస్ట్రార్ మాత్రం యూనివర్సిటీ ఉన్న ప్రాంతంలోనే ఉండాలనే నిబంధన ఉంది.

నూతన రిజిస్ట్రార్‌పై తర్జనభర్జనలు

కృష్ణా యూనివర్సిటీ నూతన రిజిస్ట్రార్‌గా ఎవరిని నియమిస్తారనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. యూనివర్సిటీ వీసీ తన అధికారంతో రిజిస్ట్రార్‌ను నియమించే అవకాశం ఉంది. వీసీగా కె.రాంజీ ఫిబ్రవరి 23న బాధ్యతలు స్వీకరించారు. దీంతో ఆయనకు యూనివర్సిటీలో జరుగుతున్న పరిణామాలను అవగాహన చేసుకునేందుకు కొంత సమయం పడుతుంది. ఈలోగా రిజిస్ట్రార్ పదవీకాలం పూర్తికావడంతో వీసీ నిర్ణయం మేరకు ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషను శుక్రవారం నియమించారు. అయితే, ఈ ఆదేశాలను బయట పెట్టట్లేదు. రిజిస్ట్రార్‌గా తాను సూచించిన వారినే నియమించాలని ఓ మంత్రి నుంచి యూనివర్సిటీ అధికారులకు ఫోన్ రావడంతో నూతన రిజిస్ట్రార్‌గా ఎవరిని నియమించాలనే అంశంపై శుక్రవారం సాయంత్రం వరకు తర్జనభర్జనలు జరిగాయి. వేరొకరి పేరును రెగ్యులర్ రిజిస్ట్రార్‌గా ప్రకటిస్తారనే ప్రచారం కూడా జరిగింది. డాక్టర్ ఉష ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గానే నియమితులు కావడంతో, కొద్దిరోజుల్లో నూతన రిజిస్ట్రార్‌ను నియమిస్తారనే ప్రచారం కూడా జరుగుతోంది. ఈ నేపథ్యంలో యూనివర్సిటీలో పనిచేసే వారికే రిజిస్ట్రార్ పదవిని ఇస్తారా, లేక బయటి నుంచి వేరొకరిని తీసుకొస్తారా అనే ఉత్కంఠ నెలకొంది.



అందరి బడ్జెట్!

» ఆర్థిక ఇబ్బందులున్నా.. అభివృద్ధికి కేటాయింపులు
» మౌలిక రంగానికి ప్రాధాన్యతపై సంతృప్తి
» వ్యవసాయరంగానికి కేటాయింపులు
» కౌలు రైతుల సమస్యలు, ఉద్యోగుల బకాయిలపై స్పష్టత లేకపోవటంపై పలువురి అసంతృప్తి
» పారిశ్రామిక రంగం సంతృప్తి

ఆర్థిక ఇబ్బందులున్నా.. మౌలికం, వ్యవసాయ రంగాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపుల పట్ల హర్షం వ్యక్తమవుతోంది. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు దృష్టిలో ఉంచుకుని బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని వివిధ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. వ్యవసాయ బడ్జెట్‌పై అన్నదాతలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. కౌలు రైతులు కొంత నిరుత్సాహంతో ఉన్నారు. పారిశ్రామిక విధానాలకు మద్దతుగా బడ్జెట్ కేటాయింపుపై ఆయా రంగాల ప్రముఖులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలు నిలదొక్కుకోవటానికి సహాయపడుతుందని పారిశ్రామికవేత్తలు చెబుతున్నారు. చాలా తక్కువ సంఖ్యలో అసంతృప్తి ఉన్నప్పటికీ మొత్తంగా బడ్జెట్‌పై వివిధ వర్గాలు సంతృప్తి చెందుతున్నాయి.

పర్యాటకానికి భారీగా కేటాయింపులు

– ఆర్‌వీ స్వామి, ఏపీ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు



బడ్జెట్‌లో యువజన, పర్యాటక, సాంస్కృతిక శాఖకు రూ.469 కోట్లు కేటాయింపులు చేశారు. వీటిలో సగానికి పైగా నిధులు ఒక్క పర్యాటక రంగానికే కేటాయించారు. పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించారు. అఖండ గోదావరి, గండికోట వంటి ఐకానిక్ ప్రాజెక్టులు పర్యాటకరంగానికి అగ్రశ్రేణి గమ్యస్థానంగా రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింపచేస్తున్నాయి. హోటల్స్ స్వచ్ఛతా ప్రమాణాలకు గ్రీన్ లీఫ్ రేటింగ్ లాడ్జీలు, ఇతర ఆతిథ్య సౌకర్యాలకు ర్యాంకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం, హోటల్స్‌కు జీఎస్టీ, విద్యుత్, రిజిస్ట్రేషన్ రుసుముల్లో రాయితీలు ఇచ్చేలా చర్యలు తీసుకోవడం, కొత్తగా ఏర్పాటు చేసే హోటల్స్‌కు రాయితీలు ఇచ్చే విధానం బాగున్నాయి.

అభివృద్ధి ఆధారిత బడ్జెట్

– పొట్లూరి భాస్కర్‌రావు, ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షుడు



సంక్షేమ కార్యక్రమాల కేటాయింపుతో అభివృద్ధి ఆధారిత బడ్జెట్. రాజధాని నిర్మాణానికి రూ.42,635 కోట్లు కేటాయించటాన్ని ఆహ్వానిస్తున్నాం. గడచిన నాలుగు సంవత్సరాలుగా మూలధనం వ్యయం రూ.40వేల కోట్లు కూడా లేదు. ఈ బడ్జెట్‌లో అమరావతి రాజధానికి, రూ.6,705 కోట్లు పోలవరానికి, రూ.3,165 కోట్లు పరిశ్రమలు, వాణిజ్యం కోసం, ఐటీ, ఎలక్ట్రానిక్ సంస్థల ప్రోత్సాహం కోసం రూ.300 కోట్లు, రహదారులకు రూ.4,620 కోట్లు, పోర్టులకు రూ.605 కోట్లు, విమానాశ్రయాలకు రూ2వేల కోట్లు, పీపీపీల కింద వయబులిటి గ్యాప్ ఫండింగ్ కోసం రూ.837 కోట్లు, పారిశ్రామిక కారిడార్‌లకు రూ13,600 కోట్లను కేటాయించటం ముదావహం. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి కార్యకాలపాలను ప్రోత్సహిస్తుంది.

అభివృద్ధి, సంక్షేమ రంగాలకు ప్రాధాన్యత

– గడ్డం బాల వెంకట రవికుమార్, విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షుడు



రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్‌లో నిధులు కేటాయించటం అభినందనీయం. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అమరావతి పనులు పెద్దఎత్తున చేపడతామని చెప్పటం ముదావహం. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ఎంతో చిత్తశుద్ధితో బడ్జెట్‌ను రూపొందించింది.

అభివృద్ధికి ప్రాధాన్యత

– వక్కలగడ్డ భాస్కరరావు



అన్ని విధాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు జలవనరులు, రోడ్డు భవనాలు, పంచాయతీ, విద్యుత్, ఆరోగ్యం, వివిధ సంక్షేమ పథకాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం ముదావహం. వ్యాపార, వాణిజ్య, పారిశ్రామికాభివృద్ధికి రూ. 3,196 కోట్లు కటాయించడం అభినందనీయం. అన్ని విధాలుగా మంచి, పెద్ద బడ్జెట్.

పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట

– మలినేని రాజయ్య, చైర్మన్, ఆంధ్రా చాంబర్ ఆఫ్ కామర్స్



బడ్జెట్ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి పేద కుటుంబాన్ని పేదరికం నుంచి బయట పడేసేలా ఉంది. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన తదితర కేంద్ర ప్రభుత్వ రాయితీ పథకాలతో అనుసంధానం చేయడం ద్వారా ప్రజల జీవనోపాధి మెరుగుపడి తద్వారా రాష్ట్రం, దేశం ఆర్థిక పథంలో నడుస్తుంది. పెట్టుబడిదారులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడం ద్వారా వివిధ రంగాల్లో ఉపాధిని కల్పించే దిశగా ప్రభుత్వం దృష్టి సారించింది. దీనికోసం ప్రభుత్వం నూతన పారిశ్రామిక పాలసీ 4.0ను తీససుకొచ్చింది.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్

– అళ్ల వెంకట గోపాల కృష్ణారావు



రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ప్రవేశపెట్టింది. వైసీపీ చేసిన విధ్వంసాల నుంచి వ్యవస్థలను పునరుద్ధరిస్తూ అనేక సవాళ్లను, సంక్లిష్ట పరిస్థితులను అధిగమించి రాష్ట్రాన్ని పునర్నిర్మించేలా ప్రభుత్వం బడ్జెట్‌ను రూపొందించింది. వ్యవసాయ రంగంతో పాటు అన్ని రంగాలకు బడ్జెట్‌లో

తలు అధిగమించేలా కేటాయింపులున్నాయి. వైసీపీ ప్రభుత్వం విధించిన పన్నులు తొలగిస్తూ కొత్త పన్నులు లేకుండా మంత్రి పెయ్యావుల బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు.

అన్ని వర్గాలకు సమన్యాయం

– బొండా ఉమామహేశ్వరరావు, సెంట్రల్ ఎమ్మెల్యే

ప్రాధాన్యత కల్పించారు.

దేశానికే ఆదర్శం

– తంగిరాల సౌమ్య, ఎమ్మెల్యే



కూటమి ప్రభుత్వ బడ్జెట్ దేశానికే ఆదర్శం. సంక్షేమం, అభివృద్ధి మేళవింపుతో బడ్జెట్ రూపొందించారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అద్భుతమైన బడ్జెట్ అందించారు. వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం, బీసీ సంక్షేమం, ఎస్సీ సంక్షేమంకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. సూపర్ సిక్స్ హామీల అమలుకు ప్రభుత్వం సిద్ధమైంది.

చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనం : కేశినేని చిన్ని



వన్‌టౌన్: రాష్ట్ర బడ్జెట్ ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థత, దూరదృష్టికి నిదర్శనమని విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సిఎం చంద్రబాబు నాయకత్వంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రూ.3.22 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన రాష్ట్ర వార్షిక బడ్జెట్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉందన్నారు. గత అయిదేళ్లలో జరిగిన ఆర్థిక విధ్వంసం వల్ల అట్టడుగుకు వెళ్లిన రాష్ట్రాన్ని తిరిగి వేగంగా పునర్నిర్మాణం చేసే విధంగా అన్ని రంగాలకు రాష్ట్ర బడ్జెట్ 2025-2026లో కేటాయింపులు జరిగాయని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ తీర్చిదిద్దినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా రంజక బడ్జెట్

– వసంత కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే



ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ఉంది. క్యాపిటల్ పేరుతో అభివృద్ధి పనులకు రూ.6 వేలకోట్లు కేటాయించారు. అన్నిరంగాలకు సమ ప్రాధాన్యతనిస్తూ ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో అన్ని వర్గాలు పూర్తి సంతృప్తికరంగా ఉంటాయి. సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేలా బడ్జెట్ కేటాయింపులున్నాయి.

తెలుగుభాషాభివృద్ధికి పెద్దపీట

– మండలి బుద్ధప్రసాద్, ఎమ్మెల్యే



బడ్జెట్‌లో తెలుగుభాషాభివృద్ధికి రూ.10 కోట్లు కేటాయించటం హర్షణీయం. సూపర్ సిక్స్ హామీల అమలుకు నిధులు కేటాయించారు. బడ్జెట్‌లో పంచాయతీరాజ్, ఇరిగేషన్, విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యతనిచ్చారు. సంక్షేమంతోపాటు అభివృద్ధికి పెద్దపీట వేసింది. గత ప్రభుత్వ హయాంలో ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే వినూత్న సృజనకు నాంది.

దూరదృష్టితో రూపొందించిన బడ్జెట్

– శ్రీరాం తాతయ్య, ఎమ్మెల్యే



బడ్జెట్‌ను పూర్తి దూరదృష్టితో రాష్ట్ర ప్రయోజనాలకు పెద్దపీట వేసి రూపొందించారు. అన్ని ముఖ్యశాఖలకు కేటాయింపులు ఉన్నాయి. అటు అభివృద్ధికి పెద్ద పీట వేస్తు ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చటానికి కేటాయింపులు జరిగాయి.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా

– గద్దె రామ్మోహన్, తూర్పు ఎమ్మెల్యే



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉంది. పేద, మధ్య తరగతి ప్రజలకు బడ్జెట్ ఊతం ఇస్తుంది. ప్రాంతీయ అసమాన



సంక్షేమం, అభివృద్ధి కలగలసిన బడ్జెట్. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేలా బడ్జెట్‌లో నిధులు కేటాయింపు ఉంది. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాల అమలుకు బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి. మహిళలు, రైతులు, బీసీ వర్గాలతో పాటు సమాజంలో అన్ని వర్గాలతో పాటు రాజధాని అమరావతి అభివృద్ధికి కూడా సమన్యాయం చేసేలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి.

వెనకబడిన వర్గాలకు ప్రాధాన్యం

– టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్



బడ్జెట్‌లో వెనకబడిన వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చింది. తల్లికి వందనం పథకం కింద ఎంత మంది పిల్లలు ఉన్నా ప్రతి ఒక్కరికీ రూ.15వేలు సంవత్సరానికి బడ్జెట్‌లో కేటాయించారు. బీసీల అభివృద్ధికి రూ.47,456 కోట్లు, మైనార్టీలకు రూ.5,434 కోట్లు, ఎస్సీలకు రూ.15వేల కోట్లు, ఎస్టీలకు రూ.8,159 కోట్లు కేటాయించటం అభినందనీయం.

రాష్ట్ర దశ దిశాను మార్చే బడ్జెట్

– నెట్టెం రఘురాం, విజయవాడ పార్లమెంట్ అధ్యక్షుడు



రాష్ట్ర దశదిశలను మార్చేదిలా రాష్ట్ర బడ్జెట్ ఉంది. పోలవరం పూర్తికి రూ. 6700 కోట్లు, తల్లికి వందనం కోసం రూ.9407 కోట్లు కేటాయించటం, ప్రతి ఒక్కరికి రూ.25 లక్షలు ఆరోగ్య బీమా వంటి విప్లవాత్మక పథకాలు ప్రగతిశీలంగా ఉన్నాయి.

అభివృద్ధి, సంక్షేమం..

– సామినేని ఉదయభాను

అభివృద్ధి సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్ పెద్ద పీట వేసింది. అన్నదాత సుఖీభవ కోసం రూ.6300కోట్లు, పీఎం కిసాన్ పథకం కోసం రూ.9400 కోట్లు, పంటల బీమా పథకానికి రూ.1023 కోట్లు, గ్రామీణాభివృద్ధికి రూ.18803 కోట్లు, అభివృద్ధి పథకాలకు నిధులతో పాటు, బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు, రూ.5,434 కోట్లు సూపర్ సిక్స్ పథకాల అమలుకు భారీగా కేటాయించటం హర్షణీయం.

సూక్ష్మ సేద్యంకు ప్రోత్సాహం

– కోట వీరబాబు, ఎన్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్



చంద్రబాబు దార్శనిక పాలనవల్ల దేశంలోనే తొలిసారి డ్రిప్ ఇరిగేషన్ రాష్ట్రంలోకి వచ్చింది. వైసీపీ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. తిరిగి కూటమి ప్రభుత్వం డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రాధాన్యతనివ్వడం అభినందనీయం.

వ్యవసాయరంగానికి ఊరట

– మన్నెం వేణుప్రసాద్, రైతు



వ్యవసాయ రంగాన్ని ముందడుగు వేయించేలా వ్యవసాయ బడ్జెట్ ఉంది. నిరాశతో ఉన్న అన్నదాతలకు ఈ బడ్జెట్ మేలు చేయనుంది. వ్యవసాయ రంగం పట్ల చంద్రబాబు చిత్తశుద్ధికి ఈ బడ్జెట్ అద్దం పడుతుంది.

సాగుకు చేయూత..

– నెలకుదిటి నాగేశ్వరరావు, కృష్ణా మిల్క్ యూనియన్ డైరెక్టర్



ఐదేళ్ల వైసీపీ పాలనలో అస్తవ్యస్త విధానాలతో కుదేలైన వ్యవసాయ రంగానికి కూటమి బడ్జెట్ ఊపిరి పోయనుంది. సాగుకు చేయూతనందించాలన్న ప్రభుత్వ లక్ష్యం ఈ బడ్జెట్‌లో ప్రతిబింబిస్తోంది. వ్యవసాయ రంగం పాధాన్యత చంద్రబాబుకు తెలిసినంతగా ఎవరికీ తెలియదు.

ప్రకటనలతో పరిమితం కారాదు

– చనుమోలు సైదులు, రైతు సంఘం నేత



వ్యవసాయ బడ్జెట్ అమలులో ప్రభుత్వం చిత్తశుద్ధిని చూపాలి. అన్నదాత సుఖీభవ పటిష్టంగా అమలు చేయాలి. ధరల స్థిరీకరణకు సాయం అందించాల్సి ఉంది. డ్రిప్ ఇరిగేషన్ తదితర ఆధునిక వ్యవసాయ పరికరాలపై సబ్సిడీని పెంచాలి.

విద్యారంగానికి కేటాయింపులు బాగు

– కొల్లి నాగేశ్వరరావు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విద్యారత్న



బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు బాగున్నాయి. పాఠశాల విద్యకు రూ.31.806 కోట్లు, ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు కేటాయించడం ముదావాహం. 2025-26 నుంచి తల్లికి వందనం కింద ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో 1 నుంచి 12 తరగతి చదివే ప్రతి విద్యార్థికి అమలు చేయాలనే నిర్ణయం అభినందయం. పరిశోధన విశ్వ విద్యాలయాల స్థాపనతో పాటు విద్యాలయాలను ఆధునీకరించేందుకు నిర్ణయాలు తీసుకోవడం సంతోషం. అన్నిప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమం బాగుంది.

రైతులకు మేలు చేసేలా బడ్జెట్

– ఉయ్యూరు కాంతా రెడ్డి, రెడ్డిగూడెం(రైతు)



రైతులకు మేలు చేసేలా బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.48 వేలకోట్లు కేటాయించారు. పెట్టుబడి సాయంగా రూ.20 వేలు అన్నదాత సుఖీభవ పథకం కింద అందించాలనుకోవడం సంతోషం. రైతులకు ధాన్యం అమ్ముకుంటే 24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో వేసిన ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని మరింత కేటాయింపులు చేసి రైతు పక్షపాతి ప్రభుత్వంగా మరోమారు నిరూపించుకుంది.

యువజన రంగానికి తీవ్ర అన్యాయం

– ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్రబాబు



యువజన రంగానికి రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసింది. నిరుద్యోగ భృతి ఊసే లేకపోవటం బాధాకరం. యువజన శాఖ, క్రీడలు, సాంస్కృతిక రంగాలు మూడింటికి కలిపి కేవలం రూ.469 కోట్లు మాత్రమే కేటాయించటం దారుణం. బడ్జెట్‌ను పునఃపరిశీలన చేసి అన్ని రంగాలకు ప్రాధాన్యత కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి.

కౌలుదారులకు మొండిచేయి

– ఏపీ కౌలు రైతుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.కాటమయ్య, పి.జమలయ్య

బడ్జెట్‌లో కౌలు రైతులకు ప్రభుత్వం మొండిచేయి చూపింది. కౌలు రైతుల రక్షణ, సంక్షేమానికి ఒక్క రూపాయి కేటాయించలేదు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు ఒక్కటి కూడా అమలు చేయలేదు. అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలకు కనీసం ఎక్స్‌గ్రేషియా కూడా చెల్లించటానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదు. బడ్జెట్ సమావేశాల్లో కౌలు రైతుల సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి దృష్టి సారించాలి. నూతన కౌలు చట్టాన్ని తీసుకురావాలి. కౌలు రైతుల రక్షణ, సంక్షేమానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి ఖర్చుచేయాలి.


(ఆంధ్రజ్యోతి-విజయవాడ)

డెల్టాకు దన్ను

- బడ్జెట్‌లో రూ.400కోట్లు కేటాయింపు
- ఆధునికీకరణను వదిలేసిన వైసీపీ
- ఐదేళ్లలో కేటాయింపులు శూన్యం
- తాజా కేటాయింపులతో రైతుల్లో హర్షం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

ఉమ్మడి ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందిస్తున్న కృష్ణా డెల్టా ఆధునికీకరణకు ప్రభుత్వం నిధులను కేటాయించింది. వైసీపీ ఐదేళ్ల పాలనలో డెల్టా ఆధునికీకరణ అనాథలా మారింది. దానికి నిధులను కేటాయించడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. ప్రభుత్వం శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కృష్ణా డెల్టాకు మొత్తం రూ.400 కోట్లు కేటాయించింది. ఇందులో ఆధునికీకరణకు రూ.300 కోట్లు కేటాయించగా, భూసేకరణ, ఆర్ అండ్ ఆర్‌కు మరో రూ.100 కోట్లు కేటాయించింది. 2014-17 మధ్య అప్పటి టీడీపీ ప్రభుత్వం డెల్టా ఆధునికీకరణపై



దృష్టి సారించింది. ఐదేళ్లపాటు నిధులు కేటాయించింది. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ సర్కారు జిల్లాలోని ప్రాజెక్టులను గాలికి వదిలేసింది. కనీసం నిర్వహణకు బడ్జెట్‌ను కేటాయించలేదు. కృష్ణా డెల్టా పరిధిలో 13.08లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం ఉంది. కృష్ణా జిల్లాలో 6.79లక్షల, గుంటూరు జిల్లాలో 4.99లక్షలు, ప్రకాశం జిల్లాలో 0.72లక్షలు, పశ్చిమగోదావరి జిల్లాలో 0.58లక్షల ఎకరాలు సాగులో ఉన్నాయి. బందరు కాల్వ కింద 1.51లక్షలు, కేఈబీ కింద 1.38లక్షలు, ఏలూరు కాల్వ కింద 57వేలు, పశ్చిమగోదావరి జిల్లాలో 58వేలు, రైవస్ కాల్వ కింద 3.33లక్షల ఎకరాలు సాగులో ఉన్నాయి. ప్రతి ఏడాది 152.95 టీఎంసీల సాగు, తాగునీరు అవసరమవుతోంది. తూర్పు డెల్టాకు 85.16, పశ్చిమ డెల్టాకు 67.78 టీఎంసీల నీరు అవసరమవుతోంది. ప్రకాశం బ్యారేజ్‌కి అనుబంధం ఉన్న కాల్వలు, వాటి పరిధిలో ఉన్న మురుగునీటి కాల్వలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం రూ.400 కోట్లను కేటాయించడంతో ప్రజలు, రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



ఏఎన్ఆర్ కాంస్య విగ్రహావిష్కరణలో హీరో సుమంత్

గుడివాడతో అక్కినేనికి విడదీయలేని బంధం

» సినీ హీరో సుమంత్

గుడివాడ, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత స్వర్గీయ అక్కినేని నాగేశ్వరరావుకు గుడివాడతో విడదీయలేని అనుబంధమని ఏఎన్ఆర్ మనుమడు, సినీ హీరో వై.సుమంత్ అన్నారు. శుక్రవారం గుడివాడలోని విశ్వభారతి పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అక్కినేని నాగేశ్వరరావు కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ, తన తాతగారైన అక్కినేని నాగేశ్వరరావు కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానన్నారు. విశ్వభారతి విద్యాసంస్థల అధినేత పొట్లూరి శ్రీమన్నారాయణతో అక్కినేనికి ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. వారు మంచి మిత్రులని కొనియాడారు. ఏఎన్ఆర్ లేకున్నా ఆయనకు పొట్లూరి ఇస్తున్న గౌరవం వెలకట్టలేనిదని అన్నారు. కార్యక్రమంలో రావి వెంకటేశ్వరరావు, యలవర్తి శ్రీనివాసరావు, పొట్లూరి శ్రీమన్నారాయణ, సినీ నిర్మాత వై.సుప్రియ, అక్కినేని కుటుంబీకులు పాల్గొన్నారు.

అదనపు లోడ్ క్రమబద్ధీకరణకు అవకాశం

» జూన్ 30 వరకు గడువు

విజయవాడ, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి) : నిర్దేశిత లోడ్‌తో విద్యుత్ కనెక్షన్ తీసుకుని దానికి మించి ఉపయోగిస్తున్న లోడ్‌ను క్రమబద్ధీకరించుకోవడానికి అవకాశం ఇస్తున్న సీపీడీసీఎల్ ఎస్ఈ సాంబశివరావు తెలిపారు. విద్యుత్ కనెక్షన్ తీసుకునేటప్పుడు దరఖాస్తులో పేర్కొన్న లోడ్ కాకుండా అదనంగా ఉపయోగిస్తున్న వారు 50 శాతం రాయితీ క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని పేర్కొన్నారు. క్రమబద్ధీకరణకు శనివారం నుంచి జూన్ 30 వరకు గడువు ఉందని స్పష్టం చేశారు.

మల్లేశ్వరునికి ప్రత్యేక పూజలు

ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి పాంచాహ్నిక దీక్ష సేవలలో శుక్రవారం మండపారాధన, కలశారాధన, మూలమంత్ర హవనాలు, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినయోగం తదితరాల అనంతరం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం వేద మంత్రాల మధ్య పూర్ణాహుతి, అనంతరం ధాన్యాన్ని దంచి స్వామివారికి సమర్పించారు. గంగా, పార్వతీ మల్లేశ్వరుల కళ్యాణోత్సవ కార్యక్రమాల్లో భాగంగా వసంతోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను మేళ, తాళాల మధ్య దుర్గాఘాట్ వద్దకు తీసుకువెళ్లి పవిత్ర కృష్ణానదిలో అవభృదోత్సవం నిర్వహించారు. కార్యక్రమాల్లో ఈవో కె.రామచంద్రమోహన్, స్థానాచార్యుడు వి.శివప్రసాద్‌శర్మ, వైదిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు. శనివారం నుంచి సోమవారం వరకు మూడు రోజుల పాటు రాత్రి 7 గంటల నుంచి ద్వాదశ ప్రదక్షణలు, పవళింపు సేవలు జరుగుతాయి.



ఉత్సవమూర్తులకు కృష్ణానదిలో పవిత్ర స్నానం చేయిస్తున్న అర్చకులు, వేద పండితులు

తొలిపద్దు పొడిచింది

(5వ పేజీ తరువాయి)

15 శాతం వాటాగా చెల్లింపులు, ఇతర నిర్వహణ అంశాలకు సంబంధించి రూ.100 కోట్లు కేటాయింపులు జరిపింది.

మౌలిక రంగం.. ఇక వేగం

మౌలిక రంగ ప్రాజెక్టులు పరుగులు పెట్టేందుకు వీలుగా భూ సేకరణలకు ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయింపులు చేసింది. విజయవాడలో మెట్రోరైల్ ప్రాజెక్టుతో పాటు విజయవాడ-నాగపూర్ ఎకనమిక్ కారిడార్‌లో భాగంగా జక్కంపూడి-ఖమ్మం వరకు 30 కిలోమీటర్ల నాలుగు వరసల గ్రీన్‌ఫీల్డ్ హైవేకు సంబంధించి ఉన్న స్వల్ప భూ సమస్యల పరిష్కారానికి సైతం మార్గం సుగమమైంది.

జల్‌జీవన్‌ను జేజేలు

జల్‌జీవన్ మిషన్ స్కీమ్‌లో భాగంగా ఉమ్మడి కృష్ణాజిల్లాలో రూ.6 వేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వాటర్ గ్రిడ్ పథకంలో భాగంగా ఈ మేరకు అంచనాలు వేశారు. మొదటి విడతగా జల్‌జీవన్ మిషన్ స్కీమ్‌కు తన మ్యాచింగ్ గ్రాంట్‌గా రూ.2,800 కోట్ల కేటాయింపులు జరపటంతో ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఉన్న అత్యవసర పరిస్థితుల రీత్యా రూ.500 కోట్ల వరకు నిధుల కేటాయింపులు జరిగే అవకాశం ఉంది. ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణాజిల్లాకు మంచి నీటి సరఫరాకు సంబంధించిన ప్రాజెక్టుకు అడుగులు పడనున్నాయి. ఎన్టీఆర్ జిల్లాలో బ్యాలెన్స్ పనులకు మార్గం సుగమం కానుంది. రెండు జిల్లాల్లో తలసరి నీటి వినియోగ పెంపునకూ ఇది దోహదపడుతుంది.

ఐటీ.. రిటర్న్

రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రలో ప్రధానంగా విజయవాడ, కేసరపల్లి వంటి ప్రాంతాల్లో ఐటీ పరిశ్రమల జోష్ నెలకొంది. తాజాగా ఐటీ , ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు ప్రభుత్వం ఇన్సెంటివ్స్‌ను ప్రకటించడంతో కొత్త ఐటీ పరిశ్రమలకు మార్గం ఏర్పడింది. వైసీపీ హయాంలో ఇన్సెంటివ్‌లను రద్దు చేయటంతో ఐటీ పరిశ్రమలు కుదేలయ్యాయి. చాలావరకు వెనక్కి వెళ్లిపోయాయి. తాజా బడ్జెట్‌లో ఇన్సెంటివ్‌లను ప్రకటించటంతో విజయవాడలో గతంలో ఖాళీ అయిన ఐటీ కాంప్లెక్స్‌లలో కొత్త స్టార్టప్‌లకు అవకాశం కలగనుంది. కేసరపల్లిలోని ఏస్ అర్బన్- ఏపీఐఐసీ హైటెక్ సిటీలో కూడా ఖాళీ అయిన స్థానంలో కొత్తగా ఐటీ పరిశ్రమల ఏర్పాటుకు దారులు పరుచుకున్నాయి. దీంతో పాటు గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ఐటీ మంత్రిగా ఉన్న నారా లోకేశ్.. గన్నవరంలోని మేధ టవర్ పక్కనే మరో టవర్‌కు శంకుస్థాపన చేశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే దీని నిర్మాణం పూర్తయింది. గత ఐదేళ్లూ వైసీపీ ప్రభుత్వం ఇబ్బందులు పెట్టడం వల్ల చిన్నచిన్న పనులు పూర్తికాలేదు. ఇన్సెంటివ్‌ల ప్రకటనతో కొత్త సంస్థలు వచ్చే అవకాశం ఉండటంతో ఈ టవర్ కూడా పూర్తయ్యే అవకాశముంది.

తల్లికి రూ.900 కోట్ల వందనాలు

ఈ బడ్జెట్‌లో తల్లికి వందనం పథకానికి కేటాయింపులు చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో 2,98,135 మంది అర్హులైన విద్యార్థులు, కృష్ణాజిల్లాలో 3 లక్షల మంది అర్హులైన విద్యార్థులు ఉన్నారు. వీరందరికీ కలిపి రూ.900 కోట్ల మేర ప్రయోజనం కలగనుంది. కిందటి వైసీపీ హయాంలో అమ్మఒడి పథకం కింద 2021-22 ఆర్థిక సంవత్సరంలో మూడో విడతగా తల్లులకు రూ.552 కోట్ల మేర జమ చేశారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.501 కోట్లు జమ చేశారు. దీనిని బట్టి చూస్తే 3, 4 విడతల నాటికే రూ.51 కోట్ల మేర కోత పెట్టారు. కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకంలో భాగంగా ఉమ్మడి కృష్ణాజిల్లాలో రెట్టింపు లబ్ధి కలగనుంది.



వ్యవసాయ రంగానికి ఊతం

(కంచికచర్ల - ఆంధ్రజ్యోతి) కూటమి ప్రభుత్వం బడ్జెట్‌లో వ్యవసాయ, అనుబంధరంగాలకు పెద్ద పీట వేసింది. ఉమ్మడి జిల్లాలో రైతులకు మేలు జరిగే విధంగా పలు పథకాలకు భారీగా నిధులు కేటాయించారు. ప్రభుత్వం మంచి ఊతం ఇవ్వటం వల్ల వ్యవసాయ రంగంలో మెరుగైన ఫలితాలు నమోదవుతాయంటూ రైతులు హర్షం వెలిబుచ్చుతున్నారు. అయితే గిట్టుబాటు ధరలు లభించక నష్టపోతున్నందున ధరల స్థిరీకరణకు ప్రత్యేకంగా కొంత కేటాయింపు చేసినట్లయితే బాగుండేదని రైతులు అభిప్రాయపడుతున్నారు. వివిధ పథకాలకు కేటాయింపులు ఈవిధంగా ఉన్నాయి. గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయటం వల్ల వ్యవసాయ రంగం కుదేలైంది. ఈ రంగానికి కొత్త ఊపిరి ఊదుతూ కూటమి ప్రభుత్వం భారీగా కేటాయింపులు చేసింది. ప్రధాన వనరైన వ్యవసాయాన్ని ప్రాథమిక రంగంగా గుర్తించి, రైతులను ఆర్థికంగా స్థితిమంతులను చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొనటం విశేషం. వ్యవసాయంలో ఆధునిక నూతన సాంకేతిక పరిజ్ఞానంతో పాటుగా డ్రోన్లు వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ నుంచి అమలు చేయనున్న అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం అమలుకు నిధులు కేటాయించారు. ఈపథకం ద్వారా రైతులకు ఏడాదికి రూ. 20 వేల వంతున సాయం అందనున్నది. ఈ ఏడాది భూసార పరీక్షలు భారీగా చేయాలని నిర్ణయించారు. వ్యవసాయం లాభసాటిగా ఉంటేనే రాష్ట్రం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని పేర్కొన్న మంత్రి అచ్చెన్నాయుడు అధిక ఆదాయం వచ్చే పంటలను రైతులు పండించాలని కోరటం విశేషం.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	100, 109, 120
చికెన్ విత్ స్కిన్	190
చికెన్ స్కిన్‌లెస్	200

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 485

ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు

గుడివాడ రూరల్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): మండలంలో మోటూరు, దొండపాడు క్రాస్ రోడ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు రూరల్ ఎస్సై చంటి బాబు శుక్రవారం తెలిపారు. ఉదయం, రాత్రి సమయాల్లో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రధాన రహదారుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. వాహనాలు పోయిన వెంటనే దొంగలను పట్టుకునే అవకాశం ఉంటుం దన్నారు. దొంగతనాలు జరిగిన వెంటనే సమాచారం ఇవ్వటం ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించాలని ఆయన కోరారు.





విద్యార్థిని నోహితకు నగదు ప్రోత్సాహక బహుమతి అందజేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

విద్యార్థినికి నగదు ప్రోత్సాహం

ఉయ్యూరు, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : శ్రీశ్రీనివాసా కళాశాల డిగ్రీ విద్యార్థిని కంచర్ల నోహితకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రూ. 10 వేల నగదు ప్రోత్సాహక బహుమతి శుక్రవారం అంద జేశారు. చదువులలో మేటిగా రాణిస్తున్న నోహితను ప్రోత్సహిస్తూ నగదు బహుమతి అందజేయడం సం తోషంగా ఉందని క్లబ్ అధ్యక్షుడు సీహెచ్ నాగసుబ్ర మణ్యం అన్నారు. కేసీపీ డీజీఎం వెంకటేశ్వర్లు, అ మీర్ మీర్జా, అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత నేడు

ఉయ్యూరు, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : ముదునూరు సబ్‌స్టేషన్‌కు శనివారం మరమ్మతులు నిర్వహించనున్నట్టు ఏపీసీపీడీసీఎల్ ఈఈ డి కృష్ణ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ముదునూరు, బోళ్లపాడు, శాయిపురం, జబర్లపూడి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు పేర్కొన్నారు.

యువనటుడు కాకాని ధర్మాకు అవార్డు

హనుమాన్‌జంక్షన్, ఫిబ్రవరి 28 (ఆంధ్ర జ్యోతి) : డ్రింకర్ సాయి సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలో గుర్తింపు తెచ్చుకున్న జంక్షన్‌కు చెందిన యువ నటుడు కాకాని ధర్మమహేశ్‌కు ఓ ప్రముఖ మీడియా సంస్థ 2024 అరంగ్రేటం నటుడిగా ఎం పిక చేసి అవార్డును అందజేసింది. శుక్రవారం హైద రాబాద్‌లో ఆ సంస్థ నిర్వహించిన వేడుకలో ధర్మ అవార్డు అందుకున్నారు. గ్రామ మాజీ సర్పంచ్ అరుణ, వెంకటేశ్వరరావు దంపతుల కుమారుడు ధర్మమహేశ్ 2024లో డ్రింకర్ సాయి సినిమాలో కథానాయకుడుగా నటించారు. ఈ చిత్రంలో ధర్మ ప్రదర్శించిన నటన పలువురి ప్రశంసలు అందు కుంది. ఈ సందర్భంగా బంధుమిత్రులు, అభిమా నులు ధర్మాకు శుభాభినందనలు తెలిపారు.

దాడి కేసు నమోదు

గుడివాడ రూరల్, ఫిబ్రవరి 28 (ఆంధ్ర జ్యోతి) : వాటర్ ప్లాంట్‌లో పనులు చేసుకుం టుం డగా నాయుడుగూడెంకు చెందిన నున్న ప్రవీణ్ కుమార్, హనుమాన్‌జంక్షన్‌కు చెందిన నున్న వంశీ, హైదరాబాద్‌కు చెందిన మరో ఇద్దరు బైక్‌లపై వచ్చి దాడి చేసినట్లు లింగవరం గ్రామంలో వాటర్ ప్లాంట్ పెట్టుకుని జీవిస్తున్న అగర్ల శ్రీకాంత్ ఫిర్యా దు చేసినట్లు ఎస్సై చంటిబాబు శుక్రవారం తెలి పారు. శ్రీకాంత్ ఒక యువతితో మాట్లాడటం మాని వేయాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిస్తూ రాళ్లు, కర్రలతో దాడి చేసినట్లు తెలి పారు. శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

చెత్త సేకరణ పరిశీలన

గుడ్లవల్లేరు, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : గుడ్లవల్లేరులో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణను శుక్రవారం మండల ప్రత్యేకాధికారి, జిల్లా బీసీ సంక్షేమాధికారి జి.రమేష్ పరిశీలించారు. సంపద కేంద్రాన్ని పరిశీలించారు. ఎంపీడీవో టి.విజయసా రధి, కార్యదర్శి నరసింహారావు పాల్గొన్నారు.

గోనె సంచులు చోరీ

తోట్లవల్లూరు : నార్తువల్లూరు రైతు సేవా కేంద్రంలో గోనె సంచుల చోరీ జరిగింది. శుక్రవారం ఉదయం సిబ్బంది కేంద్రానికి రాగా తాళాలు పగుల కొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూడగా 50 గోనె సం చులు లేనట్టు గుర్తించారు. సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై సీహెచ్ అవినాష్‌ను వివరణ కోరగా సమాచారం ఇచ్చారని తెలిపారు.

పొంచి ఉన్న ప్రమాదం !

- కాటూరు రోడ్డులో మెయిన్ డ్రెయిన్‌పై విరిగిపోయిన మూత
- గాయాలపాలవుతున్న పాదచారులు
- పట్టించుకోని నగర పంచాయతీ అధికారులు

(ఉయ్యూరు - ఆంధ్రజ్యోతి)

కాటూరు రోడ్డులో మెయిన్ డ్రెయిన్‌పై మూత విరిగిపోవటంతో ఫుట్‌పాత్‌పై నడిచే వారు డ్రెయిన్‌లో పడి గాయాలపాలవుతున్నారు. రింగ్ సెంటర్ నుంచి కాటూరు వైపువెళ్లే రోడ్డు పక్కన స్టేట్ బ్యాంక్ సమీపాన మెయిన్ డ్రెయిన్‌పై మూత విరిగిపోయి నెలలు గడుస్తున్నా నగర పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ఫుట్‌పాత్‌పై నడిచేవారు ప్రమాదవశాత్తు గుంతలో పడి గాయాలపాలవుతున్నారు. రాత్రివేళ చీకటిలో డ్రెయిన్‌లో పడి పలువురు గాయపడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. డ్రెయిన్ పక్కన ఉన్న షాపుల వారు వారికి అనుకూలంగా కొన్ని చోట్ల మూతలు పగుల గొట్టడం పరిపాటిగా మారింది. వారిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు మీన మేషాలు లెక్కిస్తున్నారు. ఇప్పటికైనా నగర పంచాయతీ అధికారులు స్పందించి మూతలు విరిగిన చోట్ల మూతలు వేయటంతో పాటు విరగగొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



కాటూరు రోడ్డులో మెయిన్ డ్రెయిన్‌పై విరిగిపోయిన మూత





బాపులపాడు హైస్కూల్‌లో విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలిస్తున్న ఎంఈవో రాంబాలసింగ్.. గన్నవరంలో జిల్లా సైన్స్ ప్రాజెక్టు కార్యదర్శి మాణిక్యాలరావు

సాంకేతికతతో నూతన ఆవిష్కరణలు

ఘనంగా సైన్స్ డే

ఉంగుటూరు, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : మారుతున్న కాలానికి అనుగుణంగా అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకుంటూ సమాజానికి ఉప యోగపడే నూతన ఆవిష్కరణల రూపకల్పన వైపు విద్యార్థులు, అధ్యాపకులు దృష్టి సారించాలని తేల ప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం సూచించారు. ఐటీ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కళాశాలలో నిర్వహిం చిన సైన్స్‌డే ప్రాజెక్ట్ ఎక్స్‌పోను చైర్మన్ ప్రారంభిం చారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు వైజ్ఞానిక ప్రాజెక్ట్‌లను చైర్మన్‌తో పాటు కళాశాల డైరె క్టర్ కుర్రా రాజశేఖరరావు, ప్రిన్సిపాల్ జీవీకేఎస్‌వీ ప్రసాద్, డీన్ సీహెచ్ శాంతిరాణి, ఆర్‌అండ్‌డీ డీన్ జి.సాగర్, ఐటీ విభాగాధిపతి యనమదల వరప్ర సాద్, ఇతర విభాగాధిపతులు, అధ్యాపకులు పరిశీ లించి రూపకర్తలను అభినందించారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకు..

గన్నవరం : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మ కతను వెలికితీసేందుకు సైన్స్ ఎగ్జిబిషన్‌లు దోహద పడతాయని కృష్ణాజిల్లా సైన్స్ ప్రాజెక్టు కార్యదర్శి మాణిక్యాలరావు అన్నారు. స్థానిక స్రవంతి హైస్కూ ల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా మాణిక్యాలరావు మా ట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల ఎక్కువ అవ గాహన కలిగి ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ కొమ్మినేని రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంచాలి

హనుమాన్‌జంక్షన్ : సైన్స్ విజ్ఞానం పట్ల విద్యా ర్థుల్లో అవగాహన పెంచి వారిలో శాస్త్రీయ దృక్పథం పెంచాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని బాపు లపాడు ఎంఈవో రాంబాలసింగ్ అన్నారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం బాపులపాడు జడ్పీ హైస్కూల్‌లో జూనియర్స్, సీని యర్స్ విభాగాల్లో మండల స్థాయిలో వివిధ పోటీ లను నిర్వహించారు. విజేతలకు బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం టీవీ నాగేశ్వరరావు, మండల సైన్సు ఆఫీసర్ నాగమల్లేశ్వ రావు, ప్రమీలరాణి, రవి కుమార్ పాల్గొన్నారు.



తేలప్రోలు ఉషారామాలో వైజ్ఞానిక ప్రాజెక్ట్‌లను పరిశీలిస్తున్న చైర్మన్ రామబ్రహ్మం

● మానవత కార్యాలయంలో నిర్వహించిన వ్యక్త త్వ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు శుక్రవారం ప్రశంసాపత్రాలు అందించారు. మానవత సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు మారుబోయిన కోటేశ్వరరావు విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబ రిచిన వేలేరు, ఆరుగొలను, వీరవల్లి హైస్కూల్ విద్యా ర్థినిలు ఆశ్రితసాయి యశస్విని, వాహిని, సీహెచ్.సు నీతలకు నగదు బహుమతులు అందజేశారు.

మానవ మనుగడకు దోహదపడేది సైన్స్

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : ఆధునిక ప్రపం చంలో మానవ మనుగడకు దోహదపడేది సైన్స్ అని హెచ్‌ఎం లూథర్‌పాల్, శ్రీహరిరావు అన్నారు. రేమల్లె హైస్కూల్, మడిచర్ల ఎంపీపీ స్కూల్‌లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. రేమ ల్లెలో సర్. సి.వి.రామన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దారపు రెడ్డి భాస్కరరావు, పరస రాజేష్, రాజశేఖర్, వెలమర్తి రవిబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మడిచర్ల ఎంపీపీ స్కూల్‌లో హెచ్‌ఎం దోనె శ్రీహరిరావు ఆధ్వ ర్యంలో విద్యార్థులు తయారు చేసిన వివిధ సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు.

● ఆరుగొలను హైస్కూల్ హెచ్‌ఎం దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో వీక్యూబ్ ఫౌండేషన్ సహకారంతో శుక్ర వారం సైన్స్ డే నిర్వహించారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు, ప్రశం సాపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీక్యూబ్ ఫౌండర్ అంకాలరావు, వీరరాఘవులు, పద్మ, ఉషా కుమారి, శ్రీనివాసరావు, స్టాలిన్ పాల్గొన్నారు.



ఉయ్యూరు నారాయణలో విద్యార్థుల సైన్స్ ఎక్స్‌పో

ఏజీ అండ్ ఎస్ జీఎస్ కళాశాలలో..

ఉయ్యూరు : జాతీయ సైన్స్ దినోత్సవం పురస్క రించుకుని ఏజీ అండ్ ఎస్‌జీఎస్ కళాశాల సైన్స్ విభా గాల ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం శివనాథ్ పాల్గొన్నారు. విజేతలకు కళాశాల ప్రత్యేక అధికారి సత్యనారాయణ, అధ్యాప కులు సుభాషిణి, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, గిరిప్రసాద్, కిషోర్, బ్యూలా రంజని, కిరణ్మయి బహుమతులు అందజేశారు. నారాయణ స్కూల్‌లో నిర్వహించిన సైన్స్‌ఎక్స్ పోలో విద్యార్థులు ఉత్సాహం గా పాల్గొని వైజ్ఞానిక అంశా లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి సుధీర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ నూకల వంశీ, ప్రిన్సిపాల్ తోట జ్యోతి సీవీ రామన్ సాధించిన విజయాలను వివరించారు. ఆర్ఐ రాజేశ్ కుమార్, ఏవో ప్రసన్న, డీన్ నాగేంద్రబాబు, వైస్ ప్రిన్సి పాల్ రత్నజ్యోతి, లక్ష్మి పాల్గొన్నారు.




వీ క్యూబ్ ఫౌండేషన్ నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న వీరరాఘవులు

టైలర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

అసోసియేషన్ నేతలు

గన్నవరం, ఫిబ్రవరి 28 (ఆంధ్ర జ్యోతి): ప్రపంచ టైలర్స్‌డే వేడుకలను స్థానిక సీపీఎం కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కుట్టుమిషన్ రూపకర్త ఇలియమ్స్ హోవే చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడు తూ, టైలర్‌లను ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు. 50 ఏళ్లు నిండిన టైలర్‌లకు పెన్షన్ అందజేయాలని కోరా రు. ఈశ్వరరావు, రాజేశ్వరరావు, కృష్ణా, చాన్ బాషా, నాని, శ్రీలక్ష్మి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యూరు : టైలరింగ్ పితామహుడు విలియం హువేని ఆదర్శంగా తీసుకుని టైలరింగ్ వృత్తికి వన్నె తెచ్చేలా టైలర్లు పనిచేయాలని టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జి వెంకట్రావు అన్నారు. టైలరింగ్ డే పురస్కరించుకుని శుక్రవారం స్థానిక ప్రధాన సెంటర్ లో జెండా ఆవిష్కరించి విలియం హోవేని స్మరిం చుకుంటూ ప్రదర్శన చేశారు. లతీఫ్, ప్రసాద్ టైలర్ల సమస్యలు తెలియజేశారు.



హనుమాన్ జంక్షన్‌లో..





ఇలియమ్స్ హోవే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టైలర్స్.. ఉయ్యూరులో టైలర్ల ప్రదర్శన

హనుమానజంక్షన్ : టైలర్సు డే సందర్భంగా శుక్రవారం జంక్షన్‌లో స్థానిక టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలో పనిచేసే దర్జీలంతా ర్యాలీ నిర్వహించారు. జంక్షన్ నాలుగు రోడ్లు కూడలిలో ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు అక్బర్ షరీఫ్ బాబా సంఘం పతాకాన్ని ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. టైలర్స్ పితామహుడు విలియం హోవే చిత్రపటానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. ర్యాలీ అనంతరం పలు ఆసుపత్రుల్లో రోగులకు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు రెడ్డి నరసింహారావు, ఉపాధ్య క్షుడు తాడి శ్రీనివాసరావు, నాయకులు, కొమ్మారి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

● స్థానిక మానవత కార్యాలయంలో టైలర్స్ డే నిర్వహించారు. ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు మారుబో యిన కోటేశ్వరరావు చేతులు మీదుగా అప్పనవీడు గ్రామానికి చెందిన టైలరు తంగెళ్లపల్లి శ్యామలను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మాన వత సభ్యులు ఘంటా సత్యనారాయణ, ఘంటా ఇందిరాదేవి, జేవీవీ సత్యనారాయణ, వేగిరెడ్డి సూర్యనారాయణ, వడ్డి రాజేశ్వరరావు, కొల్నేని రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలను సంతోషపెట్టే బడ్జెట్

టీడీపీ టౌన్ అధ్యక్షుడు జాస్తి శ్రీధర్

గన్నవరం, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలను సంతోషపరిచే విధంగా ఉందని టీడీపీ టౌన్ అధ్యక్షుడు జాస్తి శ్రీధర్ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ, సూపర్ సిక్స్ పథకాల అమలే లక్ష్యంగా నిధులు కేటాయింపులు జరిగాయన్నారు. తల్లికి వందనం, దీపం పథకం, అన్నదాత సుఖీభవ, ఆదరణ వంటి పథకాలకు నిధులు కేటాయించారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆదరణ పథకం లేకుండా చేసిం దన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల సంక్షేమానికి రూ.3.22 లక్షల కోట్లు బడ్జెట్‌లో కేటాయించి కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని చాటి చెప్పిందన్నారు. నిర్మాణాత్మకమైన అభివృద్ధిని కాంక్షించే విధంగా ప్రభుత్వం బడ్జెట్ పెట్టిందన్నారు. తొలి బడ్జెట్ జనరంజకంగా ఉందన్నారు.

సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం

గుడివాడ రూరల్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : బిళ్లపాడు సచివాలయా నికి గురువారం తాళం వేయకుండా సిబ్బంది వెళ్లినట్లు గ్రామస్థులు తెలిపారు. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా సచివాలయంలో లైట్లు, ఫ్యాన్లు రాత్రంతా తిరు గుతూనే ఉన్నాయని గ్రామస్థులు తెలిపారు. ఉన్నతాధికారులకు సమాచారం అందించిన పట్టించుకోలేదన్నారు. ఎంపీడీవో విష్ణుప్రసాద్‌ను వివరణ కోరగా, తాళా నికి సెంట్రల్ లాక్ సిస్టమ్ వేశారని, రాత్రి వేళ కరెంట్ పోవటంతో స్విచ్‌లు ఆఫ్ చేయకుండా వెళ్లారని తెలిపారు. కార్యాలయానికి సెంట్రల్ లాక్ వేశారని తెలిపారు. సిబ్బందిని మందలించి, లెటర్ రాయించుకున్నట్లు తెలిపారు.

పింఛన్ల పంపిణీకి రూ.98.20 కోట్లు విడుదల

- జిల్లాలో 2,29,913 మందికి సజావుగా పంచండి
- అధికారులతో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

ఎన్టీఆర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): జిల్లాలో 2,29,913 మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసేందుకు రూ.98.20 కోట్లు విడుదల చేశామని, క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి సజావుగా పంపిణీ చేయాలని అధికారులను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. శుక్రవారం డీఆర్డీయే పీడీ, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో పింఛన్ల పంపిణీపై కలెక్టర్ టెలీ కాన్ఫరెన్సు నిర్వహించారు. శనివారం ఉదయం 7 గంటలకు పంపిణీ ప్రారంభించి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. రెండో తేదీ ఆదివారం కావున 3వ తేదీ నాటికి 100 శాతం పంపిణీ పూర్తిచేయాలన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్ద నుంచి 300 మీటర్ల కంటే ఎక్కువ దూరంలో పంపిణీ చేయాల్సి వస్తే అందుకు కారణాన్ని ఎన్టీఆర్ భరోసా మొబైల్ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు సమావేశం ఏర్పాటు చేసే పింఛన్ల పంపిణీ వివరాలను సిబ్బందికి తెలియజేయాలని, పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్‌లో నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, డీఆర్డీయే పీడీ కె.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, తిరువూరు ఆర్డీవో కె.మాధురి, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ

- సున్నపురాయి తవ్వకంపై జయంతిపురం గని వద్ద సమావేశం నిర్వహించిన అధికారులు


మాట్లాడుతున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

జగ్గయ్యపేట రూరల్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): జయంతిపురం ఈస్ట్ ల్యాండ్ సున్నపురాయి గనుల నుంచి ఏడాదికి 108.17 హెక్టార్లలో 1.2 మిలియన్ టన్నుల సున్నపురాయి తవ్వకం కోసం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రశాంతంగా ముగిసింది. జయంతిపురం గని ప్రాంతంలో కలెక్టర్ లక్ష్మీశ, పర్యావరణ శాఖ ఈఈ శ్రీనివాస్, నందిగామ ఆర్డీవో బాలకృష్ణ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించి ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. పరిసర గ్రామాల అభివృద్ధికి కర్మాగారాల యాజమాన్యాలు కృషి చేయాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని కలెక్టర్ సూచించారు. ఫ్యాక్టరీ విస్తరణతో పాటు ఉద్యోగాలు కల్పించడం, చెట్లు నాటి, అభివృద్ధికి సహకరించాలని సమావేశంలో పలువురు మాట్లాడారు. కంపెనీ ప్రెసిడెంట్ ఆశిష్ కుమార్, జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను, తహసీల్దార్ మనోహర్, శ్రీరాం చిన్నబాబు పాల్గొన్నారు.


పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీ కేశినేని చిన్ని, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే తాతయ్య, పూటీ లాగుతున్న ఎడ్లు

పూటీ లాగుడు పోటీలు ప్రారంభం

నందిగామ రూరల్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం, ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని), ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) పేర్కొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా దాములూరు కూడలి గ్రామంలో రైతు కమిటీ ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాలస్థాయిలో నిర్వహిస్తున్న ఎడ్ల పూటీ లాగుడు పోటీలను శుక్రవారం రాత్రి వారు ప్రారంభించారు. ముందుగా స్వామికి పూజలు చేశారు. జూనియర్ విభాగంలో 19 జతలు పాల్గొన్నాయని రైతు కమిటీ సభ్యులు తెలిపారు. జూనియర్ విభాగంలో 1.5 క్వింటాళ్ల బరువు, ఎనిమిది నిమిషాల సమయం, ఆరుగురితో అర్ధరాత్రి వరకు సాగాయి.


వైద్యాధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

రూ.45 లక్షలతో సర్వజనాస్పత్రిలో
మౌలిక వసతుల కల్పన

మచిలీపట్నం, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): మచిలీపట్నం సర్వజనాస్పత్రిలో రూ.45లక్షల సీఎస్ఆర్ నిధులతో మౌలిక వసతులు కల్పిస్తామని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. తన చాంబరులో వైద్యశాఖ అధికారులతో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. సర్వజనాస్పత్రిలో సమస్యలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆస్పత్రిలో వైద్యసేవలు పొందేందుకు అధిక సంఖ్యలో ప్రజలు వస్తున్నందున అదనపు బెడ్లు ఏర్పాటు చేయాలని, ఎక్స్‌రే పరికరాలు, ఆపరేషన్ థియేటర్లలో అదనపు బెడ్లు, ఫర్నిచర్, ఐసీయూలో అదనపు బెడ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను ఆస్పత్రి సూపరింటెండెంట్ ఆశాలత, జిల్లా ఆస్పత్రుల కో-ఆర్డినేటర్ ఎం.విజయకుమార్ కోరారు. రూ.20లక్షలతో ఎక్స్‌రే సీఆర్ వ్యవస్థ, మరో రూ.25లక్షలతో ఆస్పత్రిలో అవసరమైన పరికరాలను కొనుగోలు చేసేందుకు నిధులు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఇందుకు అనుగుణంగా ప్రతిపాదనలు తయారుచేసి పంపాలని ఆస్పత్రి అధికారులకు కలెక్టర్ సూచించారు. సీపీవో గణేష్‌కృష్ణ, ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.



మార్పు రాదా?

వరదల్లో నగరవాసులు భారీగా నష్టపోయినా ఇంకా కబ్జాలా..
బుడమేరు డ్రెయిన్‌ను ఆక్రమించి రేకుల షెడ్డు నిర్మాణమా?

బుడమేరు వరదల కారణంగా నగరవాసులు ఎంత నష్టపోయారో అందరికీ తెలిసిందే.. బుడమేరుపై ఆక్రమణల కారణంగా వరద నీరు చాన్నాళ్లు బయటకు పోలేదు. భారీ నష్టం జరిగినా ఆక్రమణదారుల్లో మార్పు రావడం లేదు. రామవరప్పాడు రింగ్ నుంచి రెండో ఫ్లై ఓవర్ దాటాక ముస్తాబాద వెళ్లే రోడ్డు మొదట్లో డ్రెయిన్‌ను ఆక్రమించి దర్జాగా రేకుల షెడ్డు నిర్మించారు. అందులో ఫిష్ మార్కెట్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహిస్తున్నట్టు బోర్డులు పెట్టారు. కాలువను సగానికి కుదించి పైన నిర్మాణాలు చేపట్టినా అధికారులకు పట్టడం లేదు. -విజయవాడ, ఆంధ్రజ్యోతి

ముస్తాబాద వెళ్లే రోడ్డు మొదట్లో డ్రెయిన్‌ను ఆక్రమించి నిర్మించిన రేకుల షెడ్డు


పట్టణంలోని ఓ థియేటర్ సెంటర్‌లో అనధికారికంగా నిర్వహిస్తున్న పర్మిట్ రూమ్‌లో మద్యం తాగుతున్న మందుబాబులు

> మద్యం దుకాణాల వద్ద పర్మిట్ రూమ్‌లకు అనుమతులు లేవని, ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తప్పవని ముఖ్యమంత్రి చంద్రబాబు మద్యం అమ్మకాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కానీ గుడివాడలో నిర్వహిస్తున్న కొన్ని మద్యం దుకాణాల్లో ఆ ఆదేశాలు అమలవుతున్న దాఖలాలు లేవు. అనధికారికంగా పర్మిట్ రూమ్‌లను నిర్వహిస్తున్నారు. యథేచ్ఛగా లూజు మద్యం విక్రయిస్తున్నారు.

అనధికార పర్మిట్ రూమ్‌లు

గుడివాడలో కొన్ని మద్యం దుకాణాల్లో లూజు విక్రయాలు

- ఎక్సైజ్ ఉన్నతాధికారులతో సిండికేట్‌కు సత్సంబంధాలు!
- చర్యలకు వెనకడుగు వేస్తున్న స్థానిక అధికారులు

ఆంధ్రజ్యోతి - గుడివాడ:

గుడివాడ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ సీఐ ఆధీనంలో పట్టణంలో 5 మద్యం దుకాణాలున్నాయి. మొదట్లో గుడివాడ, పట్టణ ప్రాంతంలో మద్యం దుకాణాలకు టెండర్లు నిర్వహించినప్పుడు తక్కువ సంఖ్యలో టెండర్లు దాఖలయ్యాయి. దీంతో ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలు, సూచనతో విజయవాడ సిండికేట్‌లో చక్రం తిప్పే కొందరు గుడివాడ, మచిలీపట్నం ప్రాంతాల్లో టెండర్లు దాఖలు చేశారు. లాటరీలో గుడివాడ పట్టణంలో వీరికి మూడు దుకాణాలు దక్కాయి. నాటి నుంచి వీరు మూడు దుకాణాల్లో అనధికారికంగా పర్మిట్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. పట్టపగలు పర్మిట్ రూమ్‌లో లూజు విక్రయాలకు తెరలేపారు. ఈ దుకాణాల వైపు కన్నెత్తి చూడాలంటే స్థానిక ఎక్సైజ్ అధికారులు భయపడిపోతున్నారు. సిండికేట్‌కు చెందిన వ్యక్తులకు ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులతో ఉన్న సత్సంబంధాలు కారణంగా సిట్టింగ్ ఏర్పాటు చేసి అమ్మకాలను ఇష్టానుసారంగా అమ్మకాలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మీరు చెబితేనే టెండర్లు వేశాం..మీరే చూసుకోవాలి

మీరు చెబితేనే టెండర్లు వేశాం. ఏదైనా మీరే చూసుకోవాలి అని ఎక్సైజ్ ఉన్నతాధికారులపై సిండికేట్ ఒత్తిడి తెస్తున్నట్లు వినికిడి. స్థానికుల ఫిర్యాదుపై తనిఖీలకు వెళుతుంటే ఉన్నతాధికారులు నిలుపుదల చేసినట్లు సమాచారం. గుడివాడలో అనధికారికంగా పర్మిట్ రూమ్‌లను ఏర్పాటు చేసి యథేచ్ఛగా మద్యం విక్రయిస్తున్నారని స్థానిక ఎక్సైజ్ అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారని సమాచారం. తామే వచ్చి సమస్యకు పరిష్కారం చూపుతామని, అప్పటివరకు తనిఖీలు చేయొద్దని ఉన్నతాధికారులు ఆదేశాలిచ్చారని తెలిసింది.

ఎక్సైజ్ మంత్రి సొంత జిల్లాలో..

అనధికారికంగా పర్మిట్ రూమ్‌లను ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరికలు జారీ చేస్తుంటే ఆయన సొంత జిల్లాలోని గుడివాడలో అనధికారిక పర్మిట్ రూమ్‌లను నిర్వహించడం గమనార్హం. మంత్రి కొల్లు దృష్టికి కావాలనే ఈ వ్యవహారాలను ఉన్నతాధికారులు తీసుకెళ్లడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మందుబాబుల వీరంగం


తాగి పడేసిన మద్యం సీసాలు, గ్లాసులు

మద్యం దుకాణాల వద్ద అనధికారిక పర్మిట్ రూమ్‌లలో బార్ల తరహాలో మద్యం లూజు విక్రమాలకు తెరలేపారు. పట్టణంలోని నడిబొడ్డున ఉన్న దుకాణాల వద్ద మందుబాబులు వీరంగం సృష్టిస్తున్నారు. తాగి ఇష్టానుసారంగా ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తున్నారు. మహిళలు, చిన్నారులు ఆ రోడ్ల వెంట వెళ్లాలంటే భయపడిపోతున్నారు. పర్మిట్ రూమ్‌లలో మద్యం సీసాలు, ప్లాస్టిక్ గ్లాసులు దర్శనమిస్తున్నాయి.


తాడిగడపలో సమావేశమైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి, ఎంపీ సీఎం రమేశ్, మంత్రి వై.సత్యకుమార్, ఎమ్మెల్యేలు సుజనాచౌదరి, కామినేని శ్రీనివాస్

బీజేపీ ముఖ్యనేతల భేటీ

పెనమలూరు, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): తాడిగడపలోని ఎమ్మెల్యే సుజనాచౌదరి క్యాంపు కార్యాలయంలో బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలతో భేటీ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి భేటీ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొదటి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తరుణంలో నేతలు భేటీ అయ్యారు. ఎనిమిది నెలలుగా కూటమి ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం విషయంలో సంతృప్తిని వ్యక్తం చేశారు. ఏపీలో పార్టీని బలోపేతం చేయడంపై చర్చించారు. రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, మంత్రి వై.సత్యకుమార్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, పార్టీ జనరల్ సెక్రటరీ మధుకర్ పాల్గొన్నారు.

అమరావతి విల్డర్‌నెస్ పార్కుకు
డీపీఆర్ సిద్ధం చేయండి

- 'ప్రగతి' ప్రతినిధులతో ఏడీసీ సీఎండీ డి.లక్ష్మీపార్థసారథి


ప్రగతి సంస్థ ప్రతినిధులతో మాట్లాడుతున్న ఏడీసీ సీఎండీ డి.లక్ష్మీపార్థసారథి

ఎన్టీఆర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): విభిన్నమైన ప్రకృతి సోయగాలతో టూరిస్టులను కట్టిపడేసేలా అమరావతిలోని శాఖమూరులో విల్డర్‌నెస్ పార్కును రూపొందించేందుకు వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను సిద్ధం చేయాలని ప్రగతి సంస్థ ప్రతినిధులకు అమరావతి అభివృద్ధి సంస్థ(ఏడీసీ) చైర్‌పర్సన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డి.లక్ష్మీపార్థసారథి సూచించారు. శుక్రవారం నగరంలోని ఏడీసీ ప్రధాన కార్యాలయంలో ప్రగతి ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. 'శాఖమూరు సెంట్రల్ పార్కులో విల్డర్‌నెస్ పార్కు నిర్మాణానికి ఏడీసీ 20 ఎకరాల భూమిని కేటాయించింది. ఇందులో ప్రకృతి ప్రసిద్ధిగాంచిన వృక్షజాలాన్ని పర్యావరణహితంగా పెంచి, పర్యాటకానికి ఆలవాలంగా తీర్చిదిద్దడమే పార్కు లక్ష్యం. ప్రకృతి ప్రియులను ఆకర్షించే రమ్యమైన రిసార్టులు నిర్మించి వాటి సరసన అరుదుగా కనిపించే ప్రకృతి సిద్ధమైన మొక్కలను పెంచి అవసరమైన మేరకు వసతిని కల్పించే విధంగా ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకోనుంది. సాధారణ ప్రజలందరికీ విల్డర్‌నెస్ పార్కులోనికి ఉచిత ప్రవేశాన్ని కల్పించేలా ప్రణాళిక రూపొందించాలి. ప్రముఖ పర్వదినాల నాడు ప్రజల భక్తిభావాలకు అనుగుణంగా ఉండే దేవతా వృక్షాలను ఇక్కడ పెంచేలా చూడాలి.' అని ప్రగతి ప్రతినిధులను సీఎండీ కోరారు. ఈ సమావేశంలో ఏడీసీ అర్బన్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్ హెడ్ పి.సురేష్ బాబు, సీనియర్ అర్బన్ కె.లవణ్‌కుమార్, ప్రగతి సంస్థ చైర్మన్ జీటీకే రావు, ఎండీ జి.ఆంజనేయులు హాజరయ్యారు.



గొల్లపూడిలో ప్రారంభమైన సత్యా షోరూం, ప్రారంభోత్సవంలో పాల్గొన్న సిబ్బంది

గొల్లపూడిలో సత్యా షోరూం

గొల్లపూడి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ఎలక్ట్రానిక్ వస్తువుల విక్రయాల్లో ప్రసిద్ధి చెందిన 'సత్యా' సంస్థ ఏపీలో తన 50వ షోరూంను ఏర్పాటు చేసింది. గొల్లపూడి వన్‌సెంటర్‌లో ఈ షోరూంను శుక్రవారం భవన యజమాని భరత్‌జైన్ కుటుంబీకులు లాంఛనంగా ప్రారంభించారు. సత్యా సేల్స్ ఏపీ హెడ్ సెంథిల్, మార్కెటింగ్ హెడ్ గాంధీ, ఉద్యోగులు, వివిధ బ్రాండ్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీఎం సురేష్ మాట్లాడుతూ.. ప్రతి 1.5, 5స్టార్ ఏసీ కొన్న వినియోగదారులకు టీవీ, ప్రతి 1.5, 3 స్టార్ ఏసీ కొనుగోలు చేసిన వినియోగదారులకు టేబుల్ ఫ్యాన్ ఉచితంగా ఇస్తామని తెలిపారు. అన్ని గృహోపకరణాలపై 70 శాతం వరకు తగ్గింపు, ప్రతి కొనుగోలుపై ఉచిత బహుమతి అందిస్తామని పేర్కొన్నారు. సంస్థకు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లలో మొత్తం 300 షోరూంలు ఉన్నాయని తెలిపారు.


నవీముఖి పేరుతో ప్యాకింగ్ చేసిన ఉత్పత్తులు, దశాబ్దాల నాటి మిర్చి బస్తాలు

ప్రజారోగ్యంతో సినాగ్రో ఫుడ్స్ చెలగాటం

- నాసిరకం ఉత్పత్తులు తయారు చేసి, మార్కెట్‌లోకి విక్రయిస్తున్న వైనం
- విజిలెన్స్ తనిఖీల్లో విస్తుగొలిపే నిజాలు వెలుగులోకి


తనిఖీలు చేస్తున్న అధికారులు

జగ్గయ్యపేట రూరల్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): లక్షలాది రూపాయల పన్నులను ఎగవేస్తూ, నాసిరకం ఆహార ఉత్పత్తులు తయారుచేసి, మార్కెట్‌లో విక్రయిస్తూ ప్రజారోగ్యాలతో చెలగాటమాడుతున్న సినాగ్రో ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వాకం విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో వెలుగులోకి వచ్చింది. శుక్రవారం గండ్రాయి గ్రామంలోని సినాగ్రో ఫుడ్స్‌లో అధికారుల తనిఖీలు చేశారు. అందులో విస్తుగొలిపే అంశాలు వెలుగు చూశాయి. ఈ కంపెనీ తయారు చేసిన ఆహార ఉత్పత్తులను నవీముఖీ పేరుతో మార్కెట్‌లో విక్రయిస్తోందని గుర్తించారు. కారం తయారీకి నాసిరకం, కాలం చెల్లిన మిర్చిని వినియోగిస్తున్నట్టు, నాసిరకం మిర్చితో పచ్చళ్లు తయారు చేసినట్టు గుర్తించారు. 2016-17లోనే సంస్థ లైసెన్స్ గడువు ముగిసిందని, రెన్యువల్ చేయించుకోలేదని 2020-21లో రూ.రెండు లక్షల ట్యాక్స్ బకాయి ఉందని ఓ అధికారి తెలిపారు. 51 రకాల నిత్యావసర సరుకులను తయారీ, ఎక్స్‌పైరీ తేదీలు లేకుండానే ప్యాకింగ్ చేస్తున్నారని, ప్రభుత్వం జారీ చేయాల్సిన స్టిక్కర్లను వారే తయారు చేసుకుంటున్నారని ప్యాకింగ్‌లకు వాటిని అంటిస్తూ విక్రయాలు చేస్తున్నారని తెలిసింది. క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాల్సి ఉందని దశాబ్ద కాలంగా నిరాటంకంగా నకిలీ వస్తువులను తయారు చేస్తున్నారని పేరు చెప్పని ఓ అధికారి తెలిపారు. ఈ ఆహార పదార్థాలు వినియోగించిన మనుషులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వీటిని ల్యాబ్‌కు పంపి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు కంపెనీ సీజ్ చేస్తారని తెలిసింది. సీఐ ఉమర్, ఫుడ్‌సేఫ్టీ అధికారి రమేష్‌బాబు, తూనికలు కొలతల ఎస్సై సులేమాన్, జీఎస్టీ అధికారులు పాల్గొన్నారు.

ఇదీ సంస్థ నేపథ్యం

పసుపు, కారం ధనియాల పొడి, మసాలా దినుసుల తయారీ కోసం లైసెన్స్ తీసుకుని గండ్రాయి గ్రామంలో దశాబ్ద కాలం క్రితం సినాగ్రో ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను ప్రారంభించారు. 51 రకాల వస్తువులను ఇక్కడ తయారు చేస్తున్నారు. నవీముఖి బ్రాండ్ పేరుతో వాటిని మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు. సినాగ్రో కంపెనీకి అనుబంధంగా ఉన్న గుంటూరులోని ది అసోసియేటెడ్ సర్వీసెస్ పేరుతో కొనుగోళ్లు జరుపుతున్నారు. అక్కడి నుంచి తెచ్చిన సరుకును నవీముఖీ పేరుతో ప్యాక్ చేసి మార్కెట్‌లోకి వదులుతున్నారు.


క్వారీ గుంతలో నుంచి యువతి, ఇద్దరు యువకులను చీరెలు, తాళ్ల సాయంతో బయటకు లాగుతున్న స్థానికులు

గంజాయి బ్యాచ్ వీరంగం

- ముగ్గురిని క్వారీ గుంతలోకి తోసిన వైనం
- స్థానికుల సాయంతో ప్రాణాలతో బయటపడ్డ బాధితులు

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): గంజాయి మత్తులో ఏం చేస్తున్నారో వారికే తెలియడం లేదు. చిన్న విషయం వద్ద మొదలైన వాదన ఘర్షణకు దారి తీసింది. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వాదులాట ఆ తర్వాత కొట్లాట, చివరకు ముగ్గురిని క్వారీ గుంతలోకి నెట్టేసేదాకా వచ్చింది. ఈఘటన ఇబ్రహీంపట్నం ఎన్టీటీపీఎస్ సమీపంలో ఉన్న సత్తెమ్మతల్లి గుడి వద్ద శుక్రవారం జరిగింది. గంజాయి మత్తులో ఉన్న పది మంది కొట్టుకొని ఇద్దరు యువకులను, ఒక యువతిని గుడి వెనుక ఉన్న పాడుబడిన రాతి క్వారీ గుంతలోకి నెట్టేశారు. 50 నుంచి 70 అడుగుల లోతులో ఉన్న గుంతలో పడిన ఆ ముగ్గురూ హాహాకారాలు చేస్తుండటంతో సమీపంలో ఉన్న గృహాల వారు తాళ్లు, చీరెల సాయంతో వారిని బయటకు తీశారు. బయట పడిన వ్యక్తులపై గంజాయి మత్తులో ఉన్న వారు మళ్లీ దాడి చేశారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని బాధితులను ఆస్పత్రికి చికిత్స నిమిత్తం పంపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా
ఎన్టీటీపీఎస్ కొత్తగేటు ప్రాంతం

ఎన్టీటీపీఎస్‌లో కాంట్రాక్టు కార్మికులుగా పని చేసేందుకు ఇతర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో కార్మికులు వస్తున్నారు. వారంతా కొత్తగేటు ప్రాంతంలో అద్దెకు ఉంటున్నారు. కొత్తగేటు సమీపంలో గంజాయి విపరీతంగా లభిస్తుండటంతో చాలా మంది కార్మికులు దానికి బానిసలయ్యారు. మత్తులో అనేక అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. దీంతో సమీపంలో ఉంటున్న కుటుంబాల వారు భయాందోళన చెందుతున్నారు. పోలీసులు స్పందించి గంజాయిని అరికట్టాలని, గంజాయి బ్యాచ్‌లపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గ్రామాల ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు

గుడివాడ రూరల్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మోటూరు, దొండపాడు క్రాస్ రోడ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు రూరల్ ఎస్సై చంటిబాబు శుక్రవారం తెలిపారు. ఉదయం, రాత్రి సమయాల్లో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రధాన రహదారుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటి ఆధారంగా వాహనాలు పోయిన వెంటనే దొంగలను పట్టుకునే అవకాశం ఉంటుందన్నారు. దొంగతనాలు జరిగిన వెంటనే సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.



వైజ్ఞానిక ప్రదర్శనలతో విజ్ఞానం

జాతీయ సైన్స్ దినోత్సవంలో విశ్వవిజ్ఞాన్ పాఠశాల ఛైర్మన్ రాంబాబు, ఉషోదయ పాఠశాల అధినేత తుమ్మల రత్న







విద్యాలయలో విద్యార్థులను అభినందిస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు.. గుడ్లవల్లేరులో జంగం సునీల్ కుమార్ సన్మానం.. పామర్రు ఏఎన్ఎం స్కూల్‌లో..

గుడివాడ, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను బయటకు తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని విశ్వవిజ్ఞాన్ పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.రాంబాబు, ఉషోదయ పాఠశాల అధినేత తుమ్మల రత్న తెలిపారు. జాతీయ సైన్స్ డేను పురస్కరించుకుని విశ్వవిజ్ఞాన్ ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శనలను తిలకించి, విద్యార్థుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.భారతి రాంబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● విద్యాలయ పాఠశాలలో శుక్రవారం సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సైన్స్ ఉపాధ్యాయులు రాధిక, కిరణ్మయి, లోకేష్‌లను ఘనంగా సత్కరించారు. పాఠశాల డైరెక్టర్ బొప్పన విజయభాస్కర్, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు, అధ్యక్షులు కొన రామారావు, సభ్యులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

● మాంటిస్సోరి ప్రాథమిక పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహిళ సంఘం అధ్యక్షురాలు వి.లక్ష్మీ, కరస్పాండెంట్ పి.వి.ఆర్ రమాదుర్గ, సభ్యులు వి.జయవేణి, ప్రధానోపాధ్యాయులు, పాల్గొన్నారు.

● ఆంధ్ర నలంద మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను తారక రామా వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు మెరుగుమాల బ్రహ్మయ్య అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు ప్రవంతి, సునీత, దస్తగిరి, క్లబ్ ఫౌండర్ దండమూడి సీతారామస్వామి, సభ్యులు నాంచారయ్య, శైలజ, రామకృష్ణవరప్రసాద్, సత్యనారాయణ, గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

● మాంటిస్సోరి ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ విజేతలకు మెమెంటోలు, బహుమతులను మానవతా స్వచ్ఛంద సంస్థ అందజేసింది. జిల్లా అధ్యక్షురాలు దండమూడి జయలక్ష్మి, ఛైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావు, కార్యదర్శి నందమూరి పద్మజ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

● అభివృద్ధి చెందిన ప్రపంచ దేశాల సరసన భారతదేశాన్ని నిలబెట్టిన శక్తి సైన్స్‌దని సాహితీ స్రవంతి అధ్యక్షుడు లంకా సురేంద్ర అన్నారు. సుందరయ్య భవన్‌లో సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. సంస్థ సంయుక్త కార్యదర్శి వల్లభాపురపు కిషోర్‌కుమార్, విజయకుమార్, కొమ్ముల సురేష్, బి.వి శ్రీనివాసరావు, జి.ముసలయ్య, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

● విద్యారంగంలో కృత్రిమ మేథ ప్రాముఖ్యతను తెలుసుకోవాలని జియో ఇన్ఫో సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ సహ వ్యవస్థాపకులు, సీఈవో బి.సురేష్ తెలిపారు. జాతీయ సైన్సు డే సందర్భంగా అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో సైన్స్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో డాక్టర్ ఎర్నేని వెంకటేశ్వరరావు ధార్మిక ఉపన్యాసానికి ముఖ్య అతిథిగా ఆయన విచ్చేశారు. తొలుత సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్ కుమార్, పాలకవర్గ అధ్యక్షకార్యదర్శులు ఎల్ఆర్‌కె ప్రసాద్, కె.ఎస్ అప్పారావు, సైన్సు విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరులోని ఎ.ఎ.ఎన్.ఎం అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్ గుడ్లవల్లేరు ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చెన్నై సీబీఎస్ఈ సెక్రటరీ జంగం సునీల్ కుమార్ విచ్చేసి వివిధ పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. పాఠశాల వైస్ ప్రెసిడెంట్ కొడాలి వెంకట కృష్ణారావు, ప్రిన్సిపాల్ లీనా సాతులూరి, వైస్ ప్రిన్సిపాల్ జి.సత్యబాబు, డైరెక్టర్ నారాయణం శ్రీనివాసమూర్తి, జంగం మోహనరావు, సూరపనేని పరంధామయ్య, బొప్పిడి చంద్రం, సైన్స్ ఉపాధ్యాయులు వెంకటలక్ష్మీ, జ్యోతి, నాగార్జున, ఫిబే, లక్ష్మీ సాయికుమారి పాల్గొన్నారు.

గుడివాడ రూరల్ : శ్రీస్టార్ షైనింగ్ పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం, లింగమనేని జగదీష్, లింగమనేని స్రవంతి, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సైన్స్ ప్రదర్శనలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పామర్రు : మానవుని జీవన ప్రమాణానికి సైన్స్‌తో ఎంతో అవినాభవ సంబంధం ఉందని ఎఎన్ఎం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎ.పూర్ణచంద్రారెడ్డి అన్నారు. సైన్సుపితామహుడు సివిరామన్ జయంతి సందర్భంగా ఆపాఠశాలలో శుక్రవారం సైన్స్ ప్రదర్శన నిర్వహించారు. మానవుని గుండె, అవయవాల పనితీరును వివరిస్తూ ప్రదర్శించిన అంశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. తొలుత సి.వి. రామన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయుడు శ్యామూల్‌తో కలిసి నివాలర్పించారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో సి.వి.రామన్ చిత్రపటానికి హెచ్ఎం ఆలపాటి ఇందిరారాణి నివాళులర్పించారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



నిమ్మకూరు కళాశాలలో పరీక్షల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీవో శాంభవి

పామర్రు / నందివాడ, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : పామర్రు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపాల్ అరుణ ప్రభ శుక్రవారం తెలిపారు. పామర్రు పరీక్ష కేంద్రంలో ప్రభుత్వ కళాశాల విద్యార్థులతో పాటు వివిధ ప్రైవేట్ కళాశాలల నుంచి దాదాపు 320 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు చెప్పారు. తాగునీరు, వైద్య సదుపాయాలను కల్పించామన్నారు. నిమ్మకూరు ఏపీ రెసిడెన్షియన్ కళాశాలలో ఇంటర్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ సుభాషిణి, డీవో విశాంభవి చెప్పారు. 133 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారన్నారు.

● రుద్రపాక ప్రభుత్వ జూనియర్ కాలేజీ పరీక్షా కేంద్రంలో 129 మంది ఇంటర్ విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సిహెచ్.శ్రీనివాసరావు తెలిపారు. నందివాడ మండలంలోని రుద్రపాక జూనియర్ కళాశాల ఒక్కటే పరీక్షా కేంద్రంగా ఉందన్నారు. నందివాడ 10 ప్లస్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఇంటర్ విద్యార్థులు 24 మంది, రుద్రపాక జూనియర్ కళాశాలలో 105 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

దాడి కేసు నమోదు

గుడివాడ రూరల్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : వాటర్ ప్లాంట్‌లో పనులు చేసుకుంటుండగా నాయుడుగూడెంకి చెందిన నున్న ప్రవీణ్ కుమార్, హనుమాన్ జంక్షన్‌కు చెందిన నున్న వంశీ, హైదరాబాద్‌కి చెందిన మరో ఇద్దరు బైక్‌లపై వచ్చి దాడి చేసినట్లు లింగవరం గ్రామంలో వాటర్ ప్లాంట్ పెట్టుకుని జీవిస్తున్న అగర్లు శ్రీకాంత్ ఫిర్యాదు చేసినట్లు ఎస్సై చంటిబాబు శుక్రవారం తెలిపారు. అగర్లు శ్రీకాంత్ ఒక యువతితో మాట్లాడటం మానివేయాలని, లేకుండా తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిస్తూ రాళ్లు, కర్రలతో దాడి చేసినట్లు తెలిపారు. శ్రీకాంత్ తల్లి, తండ్రిని కూడా గాయపర్చగా, గుడివాడ ఏరియా ఆసుపత్రిలో చేరారన్నారు. శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రైతు సేవా కేంద్రంలో గోనె సంచులు చోరీ

తోట్లవల్లూరు : నార్తువల్లూరు రైతు సేవా కేంద్రంలో గోనె సంచుల చోరీ జరిగింది. శుక్రవారం ఉదయం సిబ్బంది కేంద్రానికి రాగా తాళాలు పగులకొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూడగా 50 గోనె సంచులు లేనట్టు గుర్తించారు. అయితే ఈ విషయాన్ని సిబ్బంది గుట్టుగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై సీహెచ్ అవినాష్‌ను వివరణ కోరగా సమాచారం ఇచ్చారని తెలిపారు.

దర్జీలను ప్రోత్సహించాలి

టైలర్స్ డే వేడుకల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు

గుడివాడ, ఫిబ్రవరి 2 8(ఆంధ్రజ్యోతి) : దర్జీల నేర్పరితనంతో కుట్టిన దుస్తులతోనే వ్యక్తి అందచందాలు బయటపడతాయని, ప్రతి ఒక్కరూ దర్జీలను ప్రోత్సహించాలని గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు అన్నారు. టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం టైలర్స్ డే ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ జెండాను



పామర్రులో..

రావి ఆవిష్కరించారు. అనంతరం మిషన్ కనిపెట్టిన విలియమ్స్ హోవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రావి మాట్లాడుతూ చలనచిత్ర రంగంలో మహానటులు ఎన్టీఆర్, ఏఎన్నార్. అత్యుత్తమ స్థాయికి ఎదిగారంటే అందుకు కారణం దర్జీలేనన్నారు. దర్జీల సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి గతంలోనే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, సీపీఎం నాయకులు ఆర్సీపీ రెడ్డి, టీడీపీ నాయకులు ముళ్ళపూడి రమేష్, గోవాడ శివ, సయ్యద్ జబీన్, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు లంకపల్లి లాజర్, జన్ను శ్రీనివాసరావు, కోశాధికారి మంగరాజు, నాయకులు రసూల్ బేగ్, ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, సాంబశివరావు, జోషి, రిజ్వాన్, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, నరసింహారావు, ఉమారాణి, మంజుల, పద్మావతి, కవిత, అన్నపూర్ణ పాల్గొన్నారు.

పామర్రు : టైలర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి



జెండా ఎగురవేస్తున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు

దర్జీ వృత్తి కనుమరుగు కాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని పామర్రు మండల టైలర్ల సంఘం నేతలు పేర్కొన్నారు. సంత బజారులో శుక్రవారం కుట్టుమిషన్ సృష్టికర్త విలియమ్స్ హోవే విగ్రహానికి పూలమాలలేసి నివాలర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, వాసవీ వృద్ధ శరణాలయంలో పాలు, పండ్లు పంచిపెట్టారు. సీనియర్ టైలర్లు, జిల్లా టైలర్ల సంఘం నేత ఎ.మాణిక్యాలరావు, కె.దక్షణామూర్తి, ఎండీ బాజానీ, డి.డి. ప్రసాద్, వీరాంజనేయులు, సత్తిపండు, సాయి, కలపాల సుధాకర్, మల్లేశ్వరి పాల్గొన్నారు.

పమిడిముక్కల : టైలరింగ్ పితామహుడు విలియం హోవేని ఆదర్శంగా తీసుకుని టైలరింగ్ వృత్తికి వన్నె తెచ్చేలా టైలర్లు పనిచేయాలని మంటాడ కెనరాబ్యాంక్ మేనేజర్ వీరవల్లి నాగార్జున, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు పులి శ్రీనివాసరావు అన్నారు. టైలరింగ్ డే పురస్కరించుకుని శుక్రవారం మంటాడ ప్రధాన సెంటర్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరయ్యారు. వృత్తిపరంగా టైలర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ రహీమ్ ఆందోళన వ్యక్తం చేసి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. గురజాడ, మంటాడ, తాడంకి టైలర్లు రామస్వామి, రషీద్, నాగరాజు, అస్మ, గీత, కరిమున్నీసా, స్వప్న, శైలజ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం

గుడివాడ రూరల్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : బిళ్లపాడు సచివాలయా నికి గురువారం తాళం వేయకుండా సిబ్బంది వెళ్లినట్లు గ్రామస్థులు తెలిపారు. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా సచివాలయంలో లైట్లు, ఫ్యాన్లు రాత్రంతా తిరు గుతూనే ఉన్నాయని గ్రామస్థులు తెలిపారు. ఉన్నతాధికారులకు సమాచారం అందించిన పట్టించుకోలేదన్నారు. ఎంపీడీవో విష్ణుప్రసాద్‌ను వివరణ కోరగా, తాళానికి సెంట్రల్ లాక్ సిస్టమ్ వేశారని, రాత్రి వేళ కరెంట్ పోవటంతో స్విచ్‌లు ఆఫ్ చేయకుండా వెళ్లారని తెలిపారు. కార్యాలయానికి సెంట్రల్ లాక్ వేశారని తెలిపారు. సిబ్బందిని మందలించి, లెటర్ రాయించుకున్నట్లు తెలిపారు.



గుడ్లవల్లేరులో చెత్త సేకరణను పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి రమేష్

చెత్త సేకరణ పరిశీలన

గుడ్లవల్లేరు, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : గుడ్లవల్లేరులో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణను శుక్రవారం మండల ప్రత్యేకాధికారి, జిల్లా బీసీ సంక్షేమా అధికారి జి.రమేష్ పరిశీలించారు. పారిశుధ్య కార్మికులు చెత్త సేకరణలో తడి, పొడి చెత్తను ఎలా సేకరిస్తున్నదీ ఆయన పరిశీలించారు. సంపద కేంద్రాన్ని పరిశీలించారు. ఎంపీడీవో టి.విజయసారధి, పంచాయతీ కార్యదర్శి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



మానవతా ప్రతినిధులతో కూచిపూడి జడ్పీ పాఠశాల విద్యార్థులు

విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

కూచిపూడి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మొవ్వ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కూచిపూడి, పెడసనగల్లు, భట్లపెనుమర్రు జడ్పీ పాఠశాలల్లోని 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ఉత్తమ ఫలితాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక తరగతులు నిర్వహించారు. 2023 -24 సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెమొంటోలు అందజేశారు. స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు పి.మోహన కుమార్, మహమ్మద్ రియాజ్ బాషా, పిట్టు శ్రీనివాసరావు, పాగోలు రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



ప్రకాశరావు భౌతికకాయం వద్ద సీపీఎం, ప్రజాసంఘాల నాయకుల నివాళి

ప్రకాశరావు మృతి పార్టీకి తీరని లోటు

కూచిపూడి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శీలం ప్రకాశరావు మృతి పార్టీకి తీరని లోటని సీపీఎం నేతలు పేర్కొన్నారు. మొవ్వ జేజే నగర్‌కు చెందిన ప్రకాశరావు అనారోగ్యంతో మృతి చెందగా, పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ఆయన భౌతికకాయంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొని ప్రజల పక్షాన అలుపెరగని పోరాటాలు చేశారని నేతలు పేర్కొన్నారు. పార్టీ నేతలు వై.నరసింహారావు, శీలం నారాయణరావు, మద్దుల బసవయ్య, చేబ్రోలు బసవ పూర్ణ, మాగంటి హరిబాబు, డి.సుబ్బారావు, ఆర్‌పి.రెడ్డి, వాకా రామచంద్రరావు, పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు ఆయన భౌతికకాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పేద కుటుంబాల్లో వెలుగులే లక్ష్యం

జమాతే ఇస్లాం హింద్ అధ్యక్షుడు మున్వర్‌పాషా

పామర్రు,ఫిబ్రవరి28(ఆంధ్రజ్యోతి): నిరుపేద ముస్లింలు పవిత్రమైన రంజాన్ పర్వదిన వేడుకలను జరుపుకునేందుకు జమాతే ఇస్లామ్ హింద్ సాయం అందిస్తుందని పామర్రు శాఖ అధ్యక్షుడు మున్వర్ పాషా అన్నారు. సంస్థ కార్యాలయంలో శుక్రవారం రంజాన్ నెలను పురస్కరించుకుని పామర్రులోని 26 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు రూ.26 వేల విలువ గల ఏడు రకాల నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. ప్రతి పేద ముస్లిం పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేసి దైవకృపకు పాత్రులు కావాలన్నారు. పేద ముస్లిం కుటుంబాల్లో పండుగ వెలుగులు నింపడం కోసం జమాతే ఇస్లాం హింద్ ఎల్లప్పుడు చేయూతనందిస్తుందన్నారు. పెద్దలు యూనుస్ అబ్దుల్లా ఉమ్రీ, మున్వర్ బాషా, షరీఫ్, ఆరీఫ్ ఇబ్రహీం, అమీర్ ముస్తాఫా, రహమతున్నీసా, షకీరా పాల్గొన్నారు.



పేద ముస్లింలకు నిత్యావసరాల కిట్లు పంపిణీ చేస్తున్న మున్వర్ పాషా

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	100, 109, 120
చికెన్ విత్ స్కిన్	190
చికెన్ స్కిన్‌లెస్	200
నెక్ కోడిగుడ్డు ధర (100)	

విజయవాడ జోన్ రైతు ధర రూ.485





అద్దంకి నాంచారమ్మ గ్రామోత్సవం ప్రారంభం

కోడూరు, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : విశ్వనాథపల్లిలో అద్దంకి నాంచారమ్మ గ్రామోత్సవం వైభవంగా ప్రారంభమైంది. శుక్ర వా రం ముందుగా రామనీడు ఉత్సవం నిర్వహించి, అనంతరం చిన్న అమ్మవారిని ఆలయం నుంచి బయటకు తీసి గ్రామోత్సవాన్ని ప్రారం భించినట్లు ఈవో జయశ్రీ తెలిపారు. 15 రోజులపాటు వివిధ గ్రామా లలో గ్రామోత్సవం కొనసాగుతుందని ఈవో తెలిపారు.



గీన్ అంబాసిడర్లకు జాకెట్లు అందిస్తున్న డీఎల్‌పీవో సీతారామయ్య, సంపద సృష్టి కేంద్రాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి నాంచారయ్యరావు, ఎంపీడీవో సీతారామకుమార్‌ను సత్కరిస్తున్న ఉద్యోగులు

గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలి

చల్లపల్లి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డివిజనల్ పంచాయతీ అధికారి వి.సీతారామయ్య కోరారు. చల్లపల్లి సంపద తయారీ కేంద్రం వద్ద చల్లపల్లి, మోపిదేవి, ఘంటసాల మండలాల గ్రీన్ అంబాసిడర్లు, క్లాప్ మిత్రలు, గ్రేడ్ - 1 నుంచి గ్రేడ్ - 5 వరకు కార్యదర్శులకు శిక్షణా తర గుతులు శుక్రవారం నిర్వహించారు. ముఖ్యవక్తగా పా ల్గొ న్న డీఎల్‌పీవో మాట్లాడుతూ, గ్రామాల్లో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలన్నారు. ఈమేరకు ప్రజలకు అవగా హన కల్పించాలన్నారు. నివాసితులతోపాటు, దుకాణదా రులు సైతం డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేసుకుని చెత్తను వేర్వే రుగా అందించేలా చూడాలన్నారు. గ్రామాల్లో వర్మి కంపోస్ట్ తయారీ చేపట్టాలనీ, చెత్త నుంచి సందప తయారుచేయా లని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, తాగునీరు శుభ్రంగా ఉండాలన్నారు. గ్రీన్ అంబాసిడర్లకు జాకెట్స్ అందజేశారు. డీఎల్‌పీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ పి.శివరామకృష్ణ, చల్లపల్లి ఈవోఆర్డీ వి.రవిశంకర్, ఘంట సాల ఈవోఆర్డీ కె.వెంకటేశ్వరరావు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారిలు ప్రసంగించారు. కార్యదర్శులు పివి.మాధ వేంద్రరావు, పి.రాంబాబు, కార్యదర్శులు సచివాలయ ఉద్యో గులు తదితరులు పాల్గొన్నారు.

సంపద కేంద్ర పరిశీలన

అవనిగడ్డ రూరల్ : గ్రామాలను చెత్త రహితంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని మండల ప్రత్యేకాధికారి ఎ.వి.ఎన్.నాంచారయ్యరావు అన్నారు. పులి గడ్డలోని సంపద సృష్టి కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. డ్వాక్రా మహిళలు, సచివాలయ సిబ్బందితో ఆయన సమా వేశం నిర్వహించారు. సర్పంచ్ దాసరి విజయ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో మరియ కుమారి, ఈవోపీఆర్డీ అరుణ, మండల పరిషత్ ఉపాధ్య క్షుడు పులిగడ్డ పిచ్చేశ్వరరావు, ఉపసర్పంచ్ మండలి వెంక టేశ్వరరావు, పంచాయతీ ఈవో అనిత పాల్గొన్నారు.

ఎంపీడీవో సీతారామకుమార్‌కు సత్కారం

నాగాయలంక, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): నాగా యలంక ఎంపీడీవో జె.సీతారామకుమార్ ఉద్యోగ విరమణ సందర్భంగా ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద కుమార్, తహసీల్దార్ ఎం.హర నాథ్, ఎస్సై కె.రాజేష్, ఈవోపీఆర్డీ కె.అప్పల నరసమ్మ పలు శాఖల అధికారులు, కార్యదర్శులు, సిబ్బంది ఘనంగా సత్క రించారు.



దుర్గానాగేశ్వరస్వామి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

నేత్రపర్వంగా దుర్గానాగేశ్వరస్వామి రథోత్సవం

కృత్తివెన్ను, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : కృత్తివెన్నులో స్వయంభుగా కొలువైయున్న దుర్గాపార్వతీ సమేత నాగేశ్వరస్వామి శివరాత్రి ఉత్సవాలు శుక్రవారం ముగిశాయి. ఉత్సవాల చివరి రోజు దుర్గాపార్వతీ సమేత నాగేశ్వరస్వామి రథోత్సవం కనుల పండుగగా జరిగింది. స్వామిని దర్శించుకొనేందుకు వేల సంఖ్యలో భక్తులు బారు లు తీరారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిం చారు. అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిత్యాన్నదానం నిర్వహిస్తున్నారు. ఆలయ ప్రాంగణమంతా హరి హర నామస్మరణతో మార్మోగింది. ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన రథోత్సవంలో ఎస్సై పైడిబాబు బందోబస్తు నిర్వహించారు.



జోశ్యులవారితోట రామాలయంలో ప్రతిష్ఠా పూజలు ప్రారంభం

మచిలీపట్నం, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని మూడో వార్డులో పునర్నిర్మిత జోశ్యులవారి తోట రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభ మయ్యాయి. తొలిరోజు ఉత్సవమూర్తులకు వేదపండితులు విశేష పూజలు నిర్వహించి ప్రతిష్ఠా మహోత్సవాలను ప్రారంభించినట్లు కమిటీ నాయకులు గొర్రె హరిబాబు, గొర్రె రాము, బుద్ధన బాబి, రావి మణికంఠ, శంకర్, శివ తెలిపారు.



సంపటాలమ్మ ఆలయ వార్షికోత్సవాలు

చల్లపల్లి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : చల్లపల్లి గ్రామదే వత సంపటాలమ్మ 26వ వార్షికోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. విఘ్నేశ్వరపూజ, గోపూజ, అమ్మవారికి విశేష పూజలు, అభిషేకాలు, కుంకుమ పూజలను ఘంటసాల శతానంద శాస్త్రి నిర్వహించారు. కమిటీ పెద్దలు లంక కొండలు - వసుంధరా దేవి దంపతులు, కమిటీ పెద్దలు రావులపల్లి వెంకటేశ్వరరావు తది తరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ పూజారి చల్ల పల్లి కోటేశ్వరరావు దంపతులు అమ్మవారికి పూజలు చేశారు. భక్తు లు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.



విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : విద్యా ర్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలని ఎస్పీ ఆర్. గంగాధరరావు పేర్కొన్నారు. నిర్మలా హైస్కూల్ డైమండ్ జూబ్లీ వేడుకలను శుక్ర వారం ఆయన ప్రారంభించారు. ఎస్పీ మాట్లాడుతూ, నిర్మలా హైస్కూల్‌లో చదువుకున్న ఎందరో ఉన్నత శిఖరాల్లో ఉన్నార న్నారు. అందుకు ఉదాహరణగా నిర్మలా స్కూల్‌లో చదువుకున్న డాక్టర్ ఎం. శ్రీకాంత్ చంద్రయాన్-3 మిషన్ డైరెక్టర్‌గా పనిచే యడం ముదావహమన్నారు. చంద్రయాన్-3 మిషన్ డైరెక్టర్ ఎం. శ్రీకాంత్ మాట్లాడుతూ, ఇస్రో పరిశోధనలు భారతదేశానికి గర్వ కారణమన్నారు. బెరాకా మినిస్ట్రీస్ అధినేత కిరణ్‌పాల్, హెచ్‌ఎం సుధ, సిహెచ్. రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో మెజారిటీ ఖాయం

● చంద్రబాబుతో వేదవ్యాస్ భేటీ



మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : శాసనమండలి ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు మెజారిటీతో గెలుపొందుతారని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ శుక్రవారం సీఎం చంద్రబాబుకు చెప్పారు. తాను పరిశీలకుడిగా వెళ్లిన తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల ఓటింగ్ సరళిని ఆయన చంద్రబాబుకు వివరించారు. కాగా, మచిలీపట్నం పోర్టుతో పాటు భావ నపాడు, కృష్ణపట్నం, రామాయపట్నం, భోగాపురం పోర్టులకు, గన్నవరం విమానా శ్రయానికి రూ.605 కోట్లు కేటాయించడం హర్షణీయని వేదవ్యాస్ పేర్కొన్నారు.



అలీ మాస్టర్‌కు సత్కారం

గూడూరు, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : గూడూరు ఉర్దూ పాఠ శాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి శుక్రవారం పదవీ విరమణ చేసిన షేక్ అలీ మాస్టర్‌ను గూడూరు జామియా మస్జిద్ అసోసియేషన్, ముస్లింలు ఘనం గా సత్కరించారు. మత గురువు ఖురానే హఫీజ్, మహమ్మద్ షోహెబ్ సాహెబ్, మస్జిద్ సెక్రటరీ ఎండి సలీం, ట్రెజరర్ మహమ్మద్ బషీర్, ఇమామ్ ఎండి జమాల్ బేగ్, నూరుల్లా, జలీల్, ఏజాస్, నిర్గాన్‌షా, అమీరా, హమీద్, జన్ను తదితరులు పాల్గొ న్నారు.

పీహెచ్‌సీ వైద్యాధికారిణి హారికకు సన్మానం



మోపిదేవి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): రెండేళ్లుగా పెదకళ్లేపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారిణి పనిచేస్తున్న డాక్టర్ హారికను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ప్రస్తుతం దీర్ఘకాలిక సెలవుపై ఉన్నత విద్యాభ్యాసా నికి వెళ్తున్న డాక్టర్ హారిక పీహెచ్‌సీలో ఉన్నతమైన సేవలు అందించేందుకు ఎంతో కృషి చేశా రని సర్పంచ్ సంధ్యారాణి, ఎంపీటీసీ సభ్యురాలు ఆషారాణి తెలిపారు. వైద్య సిబ్బంది, ఆర్‌సీ సెక్షన్ అసిస్టెంట్ వెంకన్నను పంచాయతీ ఆధ్వర్యంలో సత్కరించారు. ఉపసర్పంచ్ అడపా దుర్గా రామప్రసాద్, గ్రామస్థులు నంద్యాల రాంబాబు, అరజా కిరణ్ కాంత్ తదిరతులు ఉన్నారు.

శ్రీచైతన్య విద్యార్థులకు నగదు బహుమతులు



చల్లపల్లి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : ఒలింపియాడ్ నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ రెండో స్థాయిలో శ్రీచైతన్య విద్యార్థులు మంచి మార్కులు సాధించి నగదు బహుమతులు, పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ డి.సురేష్ తెలిపారు. ఐదు గురు విద్యార్థులు నగదు బహుమతులకు, 29 మంది విద్యార్థులు బంగారు పతకాలు, మెరిట్ సర్టిఫికెట్‌లు, 18 మంది మెరిట్ సర్టిఫికెట్ సాధించారన్నారు. విద్యార్థులను రీజనల్ ఇన్‌ఛార్జి రాజేష్‌బాబు, ప్రిన్సిపాల్ సురేష్, టెక్నో కరిక్యులమ్ డీన్ రమ్య, సి బ్యాచ్ ఇన్‌ఛార్జి రవికుమార్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ఘనంగా సైన్స్ దినోత్సవం... ఆకట్టుకున్న ఎగ్జిబిట్స్



కామూరులో బహుమతి అందుకుంటున్న విద్యార్థి



మోపిదేవిలో ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : సర్ సివి రామన్ జయంతి, సైన్‌డే సందర్భంగా వివిధ పాఠశాలల్లో విద్యార్థులు విజ్ఞానాంశాలను ప్రదర్శించారు. రుస్తుంబాద హైస్కూల్, చిలకలపూడి హైస్కూల్, బాలాజీ విద్యాలయం, తాళ్లపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్లు అందరినీ ఆకట్టుకున్నాయి. తాళ్లపాలెం సైన్స్ ఎగ్జిబిట్‌ను ప్రముఖ విద్యావేత్త దిట్టకవి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ గోపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయంలో శుక్రవారం సైన్స్ డే ఘనంగా జరిగింది. రెక్టార్ ఆచార్య ఎం.వి. బసవే శ్వరరావు అతిథిగా పాల్గొని ప్రసంగించారు. డాక్టర్ ఎం. శ్రావణి, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఎస్. ఉష, డాక్టర్ సుజాత, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు. **పెడన** : శాస్త్ర విజ్ఞానం ఎంతో అవసరమని, నిత్యం జీవితంలో ప్రతి విషయం సైన్స్‌తో ముడి పడి ఉందని ఎంఈవో-2 వై.వి. హరనాథ్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని పట్టణంలోని విశ్వభారతి హైస్కూల్‌లో శుక్రవారం విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిం చారు. ఈ ప్రదర్శనలో 100 మంది విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. లైట్ హౌస్, అగ్నిపర్వతం, పవర్‌ప్లాంట్ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనను విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆసక్తితో తిలకించారు. హైస్కూల్ ప్రిన్సిపాల్ అనుమకొండ గౌరీప్రసాద్, చైతన్యకళాశాల అధ్యాపకుడు ముక్కు నాగరాజు, సైన్స్ ఉపాధ్యాయులు ఎస్. రాంబాబు, విజె పార్వతి తదితరులు పాల్గొన్నారు. **మోపిదేవి** : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. పాఠశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు 39వ జాతీయ సైన్స్ దినోత్సవంలో భాగంగా వివిధ రకాల ప్రయోగాలను తయారు చేసి విశ్లేషణపూ ర్వకంగా తీర్చిదిద్దారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్.సుభాషిణి, ఉపాధ్యాయులు రమేష్‌బాబు, ఏసుపాదం, నాంచారయ్య, భవాని తది తరులు విద్యార్థులను అభినందించారు. **చల్లపల్లి** : విజయా అకాడమీలో జాతీయ సైన్స్ దినోత్స వాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఒకటో తరగతి నుంచీ తొమ్మిదో తరగతి వరకు విద్యార్థులు ప్రదర్శించిన అంశాలు ఆకట్టుకు న్నాయి. సీవీ.రామన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ నాగళ్ల భీమారావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు ప్రదర్శించిన అంశాలను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పరిశీలించి అభినం దించారు. **అవనిగడ్డ రూరల్** : అశ్వారావు పాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు రవికిరణ్‌విద్యార్థులు రూపొందించిన వివిధ సైన్స్ పరికరాలు ఆయన పరిశీలించి అభి నందించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చల్లపల్లి విజయా అకాడమీలో..

టైలర్స్ ఐకమత్యంతో ఉండాలి



మచిలీపట్నంలో సీనియర్ టైలర్లను సత్కరిస్తున్న నేతలు



చల్లపల్లిలో సీనియర్ టైలర్లకు సత్కారం

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : కోనేరుసెంటర్‌లోని క్లాత్ బజార్‌లో టైలర్స్ డే వేడు కలు టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరి గాయి. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, టైలర్లు ఐక్యమ త్యంగా ఉండి అభివృద్ధిని సాధించాలన్నారు. నగర టీడీపీ అధ్యక్షుడు, రాష్ట్ర టైలర్స్ అసోసియేషన్ ఉపాధ్య క్షుడు ఎండి ఇలియాస్ పాషా అధ్యక్షత వహించారు. కుట్టు మిషన్ కనిపెట్టిన విలియమ్స్ హోవే చిత్రపటానికి నివాళులర్పించారు. సీనియర్ టైలర్లు వణుకూరి పూర్ణ చంద్రరావు, అబ్దుల్ రషీద్‌లను సత్కరించారు. కార్పొ రేటర్ మరకాని సమతాకీర్తి, మునిసిపల్ మాజీ ఛైర్మన్ షేక్ సిలార్‌దాదా, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ షేక్ అచ్చాబా, మల్లాడి దుర్గారావు, సంఘ అధ్యక్షుడు చండిక రామాంజనేయులు, కార్యదర్శి అబ్దుల్ సలాం, అంకాని శేషబాబు తదితరులు మాట్లాడారు. **కోడూరు** : సీనియర్ టైలర్లను గుర్తించి ఆదుకోవాలని మండల టైలర్ అసోసియేషన్ అధ్యక్షుడు భూపతి శ్రీనివాసరావు కోరారు. టైలర్స్ డే సందర్భంగా మండల టైలర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో కోడూరు ప్రధాన సెంటర్ నుంచి వంతెన సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. కోడూ రు గ్రామపంచాయతీ కాంప్లెక్స్ వద్ద అసోసియేషన్ సభ్యులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. పంచా యతీ కార్యదర్శి బండే శేషగిరిరావు, అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **చల్లపల్లి** : టైలర్స్ అందరూ ఐకమత్యంతో ఉంటే సమస్యలు పరిష్కరించు కోగలమనీ, అనుకున్న లక్ష్యాలు సాధించగలమని రామా యాక్స్ టైలర్స్ అధినేత, యూనియన్ సీనియర్ నాయ కులు విన్నకోట వెంకటేశ్వరరావు అన్నారు. రైతుబజారు వద్ద శుక్రవారం టైలర్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. సీనియర్ దర్జీలు విన్నకోట వెంకటేశ్వరరావు, యడ్ల రాము, అంబుల నాగేశ్వరరావులను ఘనంగా సన్మానిం చారు. చల్లపల్లి టైలర్స్ నూతన కార్యవర్గ ఎన్నిక జరి గింది. అధ్యక్షునిగా అమీర్ జాన్ బేగ్, ఉపాధ్యక్షునిగా సయ్యద్ నూర్జహాన్, కార్యదర్శిగా అబ్దుల్ రజాక్, సభ్యు లుగా శ్రీలక్ష్మి, ముద్దుకృష్ణ, అబ్దుల్ హుస్సేన్, అంక శ్రీను లను ఎన్నుకున్నారు. సయ్యద్ జహీర్, అబ్దుల్ హుస్సేన్ తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. **నాగాయలంక** : దర్జీల దినోత్సవాన్ని నాగాయలంకలో టైలర్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెంటర్‌లో జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తిరువీధుల నరసింహా రావు, షేక్ జాని, లక్ష్మీ నరసయ్య, భిక్షం పాల్గొన్నారు.

బ్రహ్మపురంలో చోరీ

పెడన, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : బ్రహ్మపురంలో దొంగతనం జరిగింది. ఇంటికి వేసిన తాళాన్ని పగులకొట్టి బీరువాలోని నగదు, నగలు కలిపి మొత్తం రూ. 4 లక్షల విలువ గల సొత్తును అపహరించుకుపోయారు. కప్పలదొడ్డి గ్రామానికి చెందిన ఆర్‌ఎంపీ వైద్యుడు ఉక్కెం భాస్కరరావు బ్రహ్మపురంలో ఒక ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. భాస్కరరావు ఈనెల 25న ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో స్వగ్రామం కప్ప లదొడ్డి వెళ్లాడు. భాస్కరరావు ఈనెల 27న బ్రహ్మ పురంలోని ఇంటికి రాగా, ఇంటికి వేసిన తాళం పగులకొట్టి ఉండటాన్ని గమనించి, బీరువాలో ఉంచిన నగలు, నగదు అపహరణకు గురైనట్లు గుర్తించాడు. బీరువాలో ఉంచిన ఐదు బంగారు ఉంగరాలు, మూడు జతల చెవిజోళ్లు, వెండిగిన్నె, రెండు వెండి గొలుసులు, గంధం భరిణె, వెండి కడియాలు, వెండి పట్టాలు, రూ. 5వేల నగదు పోయినట్లు ఫిర్యాదు చేశారు. ఎస్సై జి. సత్య నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేప ట్టారు.

ఉచిత కంటివైద్యశిబిరానికి విశేష స్పందన

కోడూరు, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): కోడూరు గ్రామపంచా యతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ వెన్నా షైనీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఏలూరు ఆశ్రమ హాస్పటల్ ఆధ్వర్యంలో 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. పది మందికి కంటి శుక్లములు గుర్తించారు. వారికి ఉచితంగా ఆపరేషన్ చేయనున్నట్లు తెలిపారు. 75 మందికి దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించి వారికి త్వరలో ఉచితంగా కళ్లజోళ్లు అందిం చనున్నట్లు షైనీ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి బండే శేషగిరి రావు, వార్డు నెంబర్ వెన్నా ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.